# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 05-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:135 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## కొడుకుకు పేరు పెట్టిన కిరణ్ అబ్బవరం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, ఆయన అర్ధాంగి రహస్య తమ కుమారుడికి నామకరణం చేశారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల పుణ్యక్షేత్రంలో ఈరోజు ఈ వేడుకను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. తమ ముద్దుల కొడుకుకు 'హను అబ్బవరం' అని పేరు పెట్టినట్లు ఈ దంపతులు ప్రకటించారు.

## 'ది కేరళ స్టోరీ'కి జాతీయ అవార్డు..

'ది కేరళ స్టోరీ' సినిమాకు జాతీయ అవార్డులు ఇవ్వడాన్ని పూణేలోని 'ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా' (ఎఫ్టీఐఐ)లోని విద్యార్థి సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ సినిమాకు అవార్డు నిరాశపరిచేది మాత్రమే కాకుండా ప్రమాదకరమైనది కూడా అని పేర్కొంది. 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో 'ది కేరళ స్టోరీ'

### పాకిస్థాన్‌లో రుతుపవనాల
# బీభత్సం

**కొనసాగుతున్న మృత్యుఘోష**

- 140 మంది చిన్నారులు సహా 299 మంది మృతి
- 700 మందికి పైగా గాయాలు, 1600కు పైగా ఇళ్ల ధ్వంసం
- జూన్ 26 నుంచి కొనసాగుతున్న కుండపోత వర్షాలు
- పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యధికంగా 162 మంది మరణం



ఆగస్టు04,(నిజం చెపుతాం) పాకిస్థాన్‌లో రుతుపవనాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. జూన్ చివరి వారం నుంచి కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 299 మంది ప్రాణాలు కోల్పోగా, వీరిలో 140 మంది చిన్నారులే ఉండటం అందరినీ కలచివేస్తోంది. భారీ వర్షాల వల్ల సంభవించిన ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో తీవ్రమైన ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది.

### లైఫ్ సైన్సెస్ క్యాపిటల్‌గా
# హైదరాబాద్

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

- గచ్చిబౌలిలో ఎలి లిల్లీ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ పాల్గొన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు
- హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు రాజధానిగా ఉంది
- ఫార్మా కంపెనీలకు ప్రత్యేకమైన జీనోమ్ వ్యాలీ
- హైదరాబాద్ కేంద్రంగా తయారైన ఔషధాలు, టీకాలు చాలా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి



హైదరాబాద్: హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఎలి లిల్లీ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. అమెరికాకు చెందిన లిల్లీ ఫార్మా కంపెనీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు రాజధానిగా ఉందని చెప్పారు. ఫార్మా కంపెనీలకు ప్రత్యేకమైన జీనోమ్ వ్యాలీ ఉందని తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా తయారైన ఔషధాలు, టీకాలు చాలా దేశాలకు ఎగుమతి అవుతున్నాయని పేర్కొన్నారు. అమెరికాకు చెందిన లిల్లీ అండ్ కంపెనీ (ఇండియా) సోమవారం హైదరాబాద్‌లో తన కొత్త టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది లిల్లీ ప్రపంచ కార్యకలాపాలలో సామర్థ్యాన్ని మెరుగుపరిచే అధునాతన డిజిటల్, టెక్నాలజీ సామర్థ్యాలకు కొత్త వ్యూహాత్మక కేంద్రం. ఈ సౌకర్యాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కేంద్రం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (అల్), ఆటోమేషన్, క్లౌడ్ కంప్యూటింగ్, సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ ఇంజనీరింగ్ వంటి రంగాలపై దృష్టి పెడుతుంది. ఈ సైట్ ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడానికి దోహదపడుతుంది. స్థానిక ప్రతిభకు వృద్ధి అవకాశాలను కూడా సృష్టిస్తుంది.

### కాళేశ్వరం అవకతవకలకు కేసీఆరే
# ప్రత్యక్ష బాధ్యుడు

**ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన జస్టిస్ ఘోష్ కమిషన్**

- మాజీ మంత్రులు, ఐఏఎస్ అధికారులు,
- ఇంజనీర్ల ప్రమేయంపై స్పష్టత
- ఎల్-టీ సహా కాంట్రాక్టు సంస్థలకూ బాధ్యతల ఖరారు
- నివేదిక సారాంశంపై తెలంగాణ కేబినెట్‌లో చర్చకు రంగం సిద్ధం
- బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం లేదు..



హైదరాబాద్,ఆగస్టు04,(నిజం చెపుతాం) తెలంగాణలో సంచలనం సృష్టించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో జరిగిన భారీ అవకతవకలకు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యక్షంగా, పరోక్షంగా పూర్తి బాధ్యత వహించాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికలో తేల్చిచెప్పింది. ప్రాజెక్టు ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణ మొదలుకొని ధరల సర్దుబాట్లు, కాంట్రాక్టు సవరణలు, ఆర్థిక హామీల వరకు అన్నింటిలోనూ కేసీఆర్ పాత్ర ఉందని కమిషన్ నిర్ధారించింది. ఈ మేరకు అధికారులు అధ్యయనం చేసి సిద్ధం చేసిన నివేదిక సారాంశంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో నాణ్యతా లోపాలు, డిజైన్ల రూపకల్పన, నిర్వహణలో వైఫల్యాలు అంటూ వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపిన జస్టిస్ ఘోష్ కమిషన్, తన తుది నివేదికను జులై 31న ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను క్షుణ్ణంగా అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఆగస్టు 1న ఓ ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ రూపొందించిన సారాంశాన్ని సోమవారం జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించనున్నారు.

### విద్య ఒక్కటే సనాతన బానిసత్వాన్ని
# అంతం చేస్తుంది

**కమల హాసన్**

- నటుడు సూర్య విద్యా సంస్థ అగరం ఫౌండేషన్ కార్యక్రమంలో కమల్ వ్యాఖ్యలు
- విద్య లేకుండా గెలవడం సాధ్యంకాదన్న నటుడు
- విద్యార్థుల వైద్య విద్య కలలను 'నీట్' నాశనం చేసిందని ఆరోపణ



ఆగస్టు04,(నిజం చెపుతాం) సనాతన బానిసత్వాన్ని అంతం చేయగల ఏకైక ఆయుధం విద్యేనని ప్రముఖ సినీ నటుడు, రాజకీయ నాయకుడు కమల హాసన్ పేర్కొన్నారు. సినీ నటుడు సూర్య విద్యా స్వచ్ఛంద సంస్థ అగరం ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజలు వేరే ఏ ఆయుధాన్ని చేతిలోకి తీసుకోకుండా కేవలం విద్యను మాత్రమే గట్టిగా పట్టుకోవాలని కమల్ సూచించారు. "విద్య లేకుండా మనం గెలవలేం.

### ముస్లింలను మినహాయించి బీసీలకు 42 శాతం
# రిజర్వేషన్లు ఇవ్వాలి

**బీసీ రిజర్వేషన్ల కోసం నిరాహారదీక్షను ప్రారంభించిన కవిత**

- ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో బిల్లు పెట్టాలన్న కవిత
- రేవంత్ ప్రభుత్వం బీజేపీపై నెపం నెట్టి తప్పించుకోవాలనుకుంటోంది
- తెలంగాణలో సగ భాగం బీసీలు ఉన్నారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్,ఆగస్టు04,(నిజం చెపుతాం) రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తాజాగా మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణలో సగ భాగం బీసీలు ఉన్నారని... వాళ్లకు రాజకీయంగా సగ భాగం దక్కాలనే సంకల్పంతో తాము దీక్ష చేపట్టామని చెప్పారు. కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పినట్టు బీసీలకు న్యాయం చేయాలని కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటపడుతున్నామని... కానీ ఎలాంటి ప్రయోజనం కనిపించడం లేదని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసిన కవిత... రేవంత్ ప్రభుత్వం బీజేపీపై నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని దుయ్యబట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ధర్నాచౌక్ వద్ద కవిత 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

### హైదరాబాద్ శివారులో
# డ్రగ్స్ పార్టీ

**ఆరుగురు ఐటీ ఉద్యోగుల అరెస్టు**

- ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ పార్టీ చేసుకున్న ఐటీ ఉద్యోగులు
- అర్ధరాత్రి ఆకస్మికంగా ఫామ్ హౌస్‌పై దాడి చేసిన ఎక్సైజ్ అధికారులు
- ఫామ్ హౌస్ నిర్వాహకుడిపైనా కేసు నమోదు చేసిన పోలీసులు



డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నప్పటికీ హైదరాబాద్ శివారులో గుట్టుచప్పుడు కాకుండా అక్కడక్కడా డ్రగ్స్ పార్టీలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల కాలంలో పబ్, రేవ్ పార్టీ, డ్రగ్స్ పార్టీల కల్చర్ పెరిగింది. కొందరు విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు డ్రగ్స్‌కు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా డ్రగ్స్ పార్టీ చేసుకుంటున్న ఆరుగురు ఐటీ ఉద్యోగులు పోలీసులకు చిక్కారు.

### రష్యాలో అగ్నిపర్వతం
# ఉగ్రరూపం

**600 ఏళ్ల తర్వాత భారీ విస్ఫోటనం**

- రష్యాలోని క్రాషెనిన్నికోవ్ అగ్నిపర్వతం 600 ఏళ్ల తర్వాత బద్దలు
- 6 కిలోమీటర్ల ఎత్తుకు ఎగసిపడిన బూడిద
- కొన్ని రోజుల క్రితం వచ్చిన భారీ భూకంపమే కారణమని నిపుణుల అనుమానం




### కాళేశ్వరం అవినీతిపై పూర్తి స్థాయిలో
# విచారణ జరుగుతోంది

**కేసీఆర్, హరీశ్ వద్ద ఎన్ని కోట్లు ఉంటాయో ఊహించవచ్చు**

- కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్ల వద్దే కోట్లు దొరుకుతున్నాయన్న కోమటిరెడ్డి
- కవిత ఎవరో తనకు తెలియదని వ్యాఖ్య
- కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ఫోన్ ట్యాపింగ్ లో ఉన్న ఎవరైనా జైలుకు వెళ్లక తప్పదు




### ఝూర్ఖండ్ మాజీ సీఎం శిబు సోరెన్
# కన్నుమూత



ఝూర?ండ్ రాజకీయాల్లో ఓ శకం ముగిసింది. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఝూర?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) వ్యవస్థాపకుడు శిబు సోరెన్ (81) సోమవారం ఉదయం కన్నుమూశారు. దీర్ఘకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన, ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. నెల రోజుల క్రితం స్ట్రోక్‌కు గురైనప్పటి నుంచి ఆయన లైఫ్ సపోర్ట్‌పైనే ఉన్నారు. తన తండ్రి మరణవార్తను ఆయన కుమారుడు, ప్రస్తుత ఝూర?ండ్ సీఎం హేమంత్ సోరెన్ సోషల్ మీడియా ద్వారా ధ్రువీకరించారు.

# రష్యాలో అగ్నిపర్వతం ఉగ్రరూపం..

రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పంలో ఓ అద్భుతం, అదే సమయంలో భయానక దృశ్యం ఆవిష్కృతమైంది. సుమారు ఆరు శతాబ్దాల క్రాషెనిన్నికోవ్ అగ్నిపర్వతం ఒక్కసారిగా బద్దలైంది. నిన్న జరిగిన ఈ భారీ విస్ఫోటనంతో సుమారు 6 కిలోమీటర్ల (3.7 మైళ్లు) ఎత్తు వరకు బూడిద, ధూళి ఆకాశంలోకి ఎగసిపడ్డాయి. కొన్ని రోజుల క్రితం ఇదే ప్రాంతంలో 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన నేపథ్యంలో, దాని ప్రభావం వల్లే ఈ అగ్నిపర్వతం విస్ఫోటనం జరిగిందని నిపుణులు అనుమానిస్తున్నారు. రష్యా అధికారులు విడుదల చేసిన సమాచారం ప్రకారం, అగ్నిపర్వతం నుంచి వెలువడిన బూడిద తూర్పు దిశగా పసిఫిక్ మహాసముద్రం వైపు కదులుతోంది. అదృష్టవశాత్తు, అది ప్రయాణిస్తున్న మార్గంలో ఎలాంటి జనావాసాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు.

## కేసీఆర్, హరీశ్ వద్ద ఎన్ని కోట్లు ఉంటాయో ఊహించవచ్చు

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ఫోన్ ట్యాపింగ్ లో ఉన్న ఎవరైనా జైలుకు వెళ్లక తప్పదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్ల వద్దే కోట్లు దొరుకుతున్నాయంటే... ఆ సమయంలో అధికారంలో ఉన్న కేసీఆర్, హరీశ్ రావు వద్ద ఎన్ని కోట్లు ఉంటాయో ఊహించవచ్చని అన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరుగుతోందని... కేబినెట్ సమావేశం తర్వాత అన్ని విషయాలను వెల్లడిస్తారని చెప్పారు.సీఎం రేవంత్ గురించి మాట్లాడుతూ... రేవంత్ జూనియర్ అయినప్పటికీ సీనియర్లను గౌరవిస్తున్నారని కోమటిరెడ్డి కితాబునిచ్చారు. పార్టీలో అందరూ ఒక టీమ్ లా పనిచేస్తున్నామని చెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ ను కట్టనివ్వబోమని, శ్రీశైలం ప్రాజెక్ట్ ను కాపాడతామని తెలిపారు. నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టులపై తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యవహారం గురించి ప్రశ్నించగా... ఆమె ఎవరో తనకు తెలియదని అన్నారు.

## ఎవ్వరైనా సరే చెరువులను కబ్జా చేస్తే ఊరుకునేది లేదు





**- చెరువులు నిండుగా ఉంటే జీవజాతులు సంతోషంగా ఉంటాయి**

**- కబ్జాలను పరిశీలించడానికి కంప చెట్లలో ప్రయాణం**

**- బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ నుండి లింకు కాలువల ద్వారా అన్ని చెరువులు నింపే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం**

**- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

మునుగోడు ఆగష్టు 04 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గంలో చెరువు లను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు మనుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చెరువులు నిండుగా ఉంటే జీవజాతులు సంతోషంగా ఉ ంటాయని జీవజాతులన్నీ ఉన్నచోట జీవై వైవిధ్యం ఉట్టి పడుతుందన్నారు. సోమవారం ఉదయం మునుగోడు పట్టణాన్ని అనుకొని ఉన్న పెద్ద చెరువును మార్నింగ్ వాక్ చేసుకుంటూ పరిశీలించారు 395 ఎకరాలు ఉన్న మునుగోడు పెద్ద చెరువు మొత్తం కబ్జాకు గురైందని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగ పెద్ద చెరువును, చెరువు కట్ట ను, అలుగు ను పరిశీలించారు తహసిల్దారు, సర్వేయర్ స్థానిక ఎంపీడీవోలతో కలిసి కట్ట మీదే రెవెన్యూ మ్యాప్ ను పరిశీలించారు రెవిన్యూ రికార్డుల ప్రకారం రెవెన్యూ మ్యాప్ ప్రకారం చేపట్టాల్సిన పనులను అధికారులకు సూచించారు మొత్తంగా ఎంగేజ్మెంట్ సర్వే నిర్వహించి చెరువు కబ్జాకు గురైతే ఆ కబ్జా చేసిన వారికి నోటీసులు పంపించి చెరువు బార్డర్స్ ఫిట్ చేయాలన్నారు చెరువు కట్టను స్ట్రెంతెన్ చేసి వెడల్పు చేయాలన్నారు. చెరువు లోపలి భాగం వరకు లోతుగా మట్టిని తొలగించి చెరువు నిండుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.. రాబోయే కాలంలో చెరువులను సుందరీకరణ చేస్తామని నల్గొండ రోడ్డు నుండి నార్కెట్పల్లి రోడ్డు వరకు కట్టమీదగా రోడ్డు వెడల్పు పనులు కూడా చేపడుతామని అన్నారు. చెరువు ల్యాండ్ తో పాటు ఎఫ్టిఎల్ ల్యాండ్ ఎంత ఉంది అనేది కూడా నివేదిక సమర్పించాలని స్థానిక తాసిల్దార్ కి ఆదేశించారు. ఈ పరిశీలనలో స్థానిక నాయకులతో పాటు మునుగోడు ఇన్చార్జి తహసిల్దార్ నరేష్, మునుగోడు ఇన్చార్జి ఎంపీడీవో విజయభాస్కర్, నీటిపారుదల శాఖ డి ఈ ప్రేమ్ కుమార్, సర్వేయర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...

## అన్ని రోగాలకు ఆయిలే కారణం

**- మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం మాకు ముఖ్యం**

**- కల్తీ నూనె, కల్తీ పాలు, కల్తీ పదార్థాలు మునుగోడు లో ఉండొద్దు**

**- స్వీట్ షాప్ లో వాడుతున్న నూనెను పరిశీలించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



మునుగోడు ఆగష్టు 04 (నిజం న్యూస్): మునుగోడు పట్టణంలో పలు షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి స్వీట్ షాప్ లోకి వెళ్లి సమోసాల తయారీ స్వీట్ల తయారీకి ఎటువంటి నూనె వాడుతున్నారని నూనె ప్యాకెట్లను పరిశీలించారు అవి ఎక్కడ నుండి తీసుకొస్తున్నారు ఎన్నిసార్లు వాడుతున్నారు రీసైకిలింగ్ చేస్తున్నారా విషయాలను అడిగి తెలుసుకున్నారు ప్రతి షాపులో కల్తీ పాలు కల్తీ పదార్థాలు కల్తీ నూనెలు విక్రయిస్తున్నారని విషయాలకు సంబంధించి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని స్థానిక అధికారులను ఆదేశించారు కల్తీ పదార్థాల వల్ల ప్రజలందరూ అనారోగ్యాల పాలవుతున్నారని 90 శాతం రోగాలకు కల్తీనే ప్రధాన కారణమని కల్తీనిని నిర్మూలించాల్సిన అవసరం బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉ ందన్నారు...

## నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు పంపిణీ



రాజపేట,ఆగష్టు 4(నిజంచెపుతాం) గొర్రెల్లో నీలి నాలుక నివారణకు రాజపేట మండల వ్యాప్తంగా టీకాలను ఉచితంగా ఇవ్వనున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రేణికుంట గ్రామంలో సోమవారం 593 గొర్రెలకు టీకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీలి నాలుక జబ్బు మరియు కాలిపుండు జబ్బు వర్షాకాలంలో వచ్చే అవకాశం ఉందని గొర్రెల మేకల పెంపకదారులు కొట్టాల చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా నీరు నిల్వకుండా ఉంచుకోవాలని,గొర్ల షెడ్లలో సాయంత్రం ఏడు గంటల సమయంలో వాయిల్,వేప ఆకుతో పొగ పెట్టి నీలి నాలుక జబ్బు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.వారానికి ఒకసారి కొట్టాలలో పొడి సున్నం చల్లి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.గొర్రెల, మేకల కాళ్ళు గిట్టలు మరియు నోటి లోపల, నాలుకను పొటాషియం పెర్మంగానేట్ ద్రావణంతో శుభ్రంగా కడిగి పసుపు గ్లీసరైన్, బోరిక్ యాసిడ్ మిక్స్ చేసి మిశ్రమం తయారుచేసి నాలుక మీద నోట్లో భాగమంతా పూతలాగా రాయాలన్నారు.ఈ కార్యక్రమం లో పశు వైద్య సిబ్బంది శ్రీకాంత్ మరియు గొర్రెల పెంపకం దారులు తదితరులు ఉన్నారు.

# నోడల్ అధికారి ఆకస్మిక తనిఖీ

**- అధ్యాపకులకు సూచనలు**

ఆలేరు ఆగస్టు 4 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి రమణి మేడం ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులతో మరియు విద్యార్థులతో సమావేశం నిర్వహించారు.అధ్యాపకులు సమయపాలన పాటించాలనీ,నాణ్యమైన బోధన అందించాలనీ ఆమె సూచనలు ఇచ్చారు.విద్యార్థులు తరగతులకు ప్రతి రోజు హాజరవ్వాలని,ప్రభుత్వ కళాశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతోందని ఆమె వివరించారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉ త్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



## ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి

**- : ఆటో మినీ బస్సు డీ ఒకరు మృతి 14 మందికి గాయాలు**

నకిరేకల్ ఆగస్టు 4( నిజం చెపుతాం ) సోమవారం తెల్లవారుజామున శాలిగౌరారం మండలం మాదారం స్టేజి వద్ద ఆగి ఉన్న ఆటోను మినీ బస్సు ఢీ కొట్టడంతో మినీ బస్సు పొలాలలోకి దూసుకెళ్లి పడింది తుఫాను బండిలో ఉన్న 14 మందిలో ఒకరు మృతి చెందగా 14 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి వీరిని 108 లో నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వివరాల్లోకెళ్తే మహబూబాద్ గ్రామానికి చెందిన వాసులు శ్రీశైలం వెళ్లి వస్తుండగా ఈ ఘటన జరిగింది అని



దర్యాప్తు చేస్తున్న పోలీసులు

## ప్రజల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం..

**- జగన్మోహన్ రెడ్డి**

యాదగిరిగుట్ట,ఆగష్టు4(నిజంచెపుతాం) ప్రజల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి అన్నారు.మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామంలో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరవేసేందుకు ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు,గ్రామస్థాయిలోనూ బీజేపీ బలపడాల్సిన అవసరం ఉందని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటిపల్లి



సత్యనారాయణ,బీజేపీ జిల్లా కార్యదర్శి అచ్చయ్య, జిల్లా కౌన్సిల్ నెంబర్ మహేష్ ,మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్ గౌడ్,అంకం ఉపేందర్,కంకల సిద్ధులు,వేముల మాధవరెడ్డి, కర్రె శ్రీకాంత్, గుజ్జుల చంద్రశేఖర్ రెడ్డి,గౌర జహంగీర్,కర్రె మహేందర్,మంగ సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిత్ర విచిత్రమై రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఒక వైద్య రంగానికే చెందుతాయ అని తెలంగాణ ప్రజలు వాపోతున్నారు

ఆగస్టు 4 సూర్యాపేట నిజం చెపుతాం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కు మరియు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కి ఉన్న రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ అర్థం కాక తెలంగాణ ప్రజలు జుట్టు పీక్కుంటున్నారు టి. ఎస్. ఎం సి .చెప్పే రూల్స్ కరెక్ట్ ఆ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చెప్పే రూల్స్ కరెక్టా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లో లైఫ్ టైం మెంబర్ గా ఉన్న డాక్టర్ ఫేక్ డాక్టర్ అవుతాడా అని తెలంగాణ ప్రజలకు తెలియక కన్ఫ్యూజన్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్స్ యొక్క రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రజలకు పూర్తిగా వివరించేవారు లేక ప్రజలు ఏది నిజం ఏది అబద్ధమో తెలుసుకోలేక వా పోతున్నారు దీనిపై ఎవరు క్లారిటీ ఇస్తారు వైద్య ఆరోగ్యశాఖ ఇస్తదా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఇస్తా దా? ఒకవేళ ఇచ్చినట్లయితే ఎం.బి.బి.ఎస్ . చదివిన వ్యక్తి అల్ట్రాసౌండ్ స్కాన్ చేయవచ్చా చేయకూడదా అని మరియు ఒకవేళ ఎంబిబిఎస్ చదివిన డాక్టర్ అల్ట్రా సౌండ్ స్కాన్ చేయడం నేరం అయితే మరి ఈ ఆధునిక ప్రపంచంలో ఎం బిబిఎస్ మాత్రమే




చదివిన డాక్టర్లు సిజేరియన్ ఆపరేషన్లు మరియు %ఫ్లుఁరతీుఖ్షిశీఎ% (గర్భ సంచి తీసే ఆపరేషన్) చేయుటకు అర్హులఒకవేళ అర్హులు అయితే మరి ఎమ్మెస్ గైని క్ ఎందుకు డిప్లమా ఇన్ గైనకాలజీ ఎందుకుఎమ్మెస్ జనరల్ సర్జన్ చేసినటువంటి డాక్టర్స్ అతను చేసే ఆపరేషన్ కు తనే మతిచ్చుకోవచ్చా . ఒకవేళ ఎమర్జెన్సీ అయినప్పుడు మాత్రమేఇచ్చుకోవచ్చ అన్న ఆపరేషన్లు కు తనే మత్తు ఇచ్చుకుంటే మరి అనస్తీసియా చదువులు ఎందుకు మరి అనివిషయం తెలియక ప్రజలు డైలమాలో ఉన్నారు వైద్యరంగంలో కొన్ని డిపార్ట్మెంట్లకే రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ వర్తిస్తాయా మరియు శిక్షలు పడతాయా అని తెలంగాణ ప్రజలు వాపోతున్నారు దీనికి బాధ్యులు ఎవరు ఎవరిని ప్రశ్నించాలి ఎవరికి ఫిర్యాదు చేయాలి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కు ఫిర్యాదు చేస్తే రాజకీయ ఒత్తిడితోటి ఫలితం లేకుండా పోతుంది లేకుంటే ఆమ్యామ్యాలతోటి ఫులిస్టాప్ పడుతుంది తప్ప ప్రజలకు ఏమి ఉపయోగపడతలేదని తెలంగాణ ప్రజలు వాపోతున్నారు దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు

## ఇందిరమ్మ ఇండ్ల పనులకు శంకుస్థాపన

నాగారం ఆగస్టు 4. నిజం చెపుతాం తెలంగాణ ప్రజా పాలనలో ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ పనులకు మండల పరిధిలోని పస్తాల గ్రామంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సహకారంతో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వడ్లకొండ వెంకన్న, బుక్క శ్రీనివాస్, లబ్ధిదారురాలు జలగం స్వరూపకు మంజూరు అయినా ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ, శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు ప్రభుత్వ పాలనలో నిరుపేదలకు ఒక ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోపు సొంతింటి కలను సహకారం చేస్తుందని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్తు, మహిళకు ఉచిత బస్సు, సిసి రోడ్ల నిర్మాణ పనులు అనేక సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కినన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండగర్ల కుమారస్వామి, జలగం అబ్బయ్య, మద్దెల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# నేరేడుచర్ల విద్యుత్ శాఖ నూతన ఏ.ఈ.గా రవివర్మ బాధ్యతలు స్వీకరణ

నేరేడుచర్ల, అగస్టు 4 /నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండల విద్యుత్ శాఖ ఏఈగా రవి వర్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన పందిరి శ్రీనివాస్ పాలకవీడు మండలాని బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో హైదరాబాద్ నుంచి వచ్చిన రవి వర్మ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రవి వర్మను బదిలీ అయిన ఏఈ పందిరి శ్రీనివాస్ తో పాటు విద్యుత్ శాఖసిబ్బంది శాలవాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు.



# తడిచెత్త, పొడి చెత్తతో కంపోస్ట్ తయారిపై అవగాహన

నేరేడుచర్ల, అగస్టు 4 /నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మున్సిపాలిటీలో చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా 64వ రోజు సోమవారం పట్టణంలోని 10వ వార్డులోని చింతల బజార్ లో తడిచెత్త, పొడిచెత్తతో కంపోస్ట్ ఎరువు తాయారీ చేసుకోవడం ఎలా, డెంగ్యూ మలేరియా రాకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడేని డ్రైడేగా పాటించాలని కోరుతూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్ల వెంట పిచ్చి మొక్కలను తొలగించారు. డ్రైనేజీలను శుభ్రం చేయించారు. కార్యక్రమంలో ఆర్ శ్రీనివాస రావు, అధికారులు, సిబ్బంది, మెప్మా, ఆర్పీలు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ధర్మస్థలి ఘటనపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి

**- పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి రేణుక**

నేరేడుచర్ల, అగస్టు 4 /నిజం చెపుతాం న్యూస్ : కర్ణాటక రాష్ట్రంలోని దర్మస్థలి ఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సమావేశంలోహాహామాట్లాడుతూ గత రెండు దశాబ్దాల నుండి ధర్మస్థలిలో సుమారు 300 మందిపైన అమ్మాయిలను, మహిళలను అత్యాచారం చేసి ప్రభుత్వ పెద్దల సహకారంతో విషయాన్ని బయటికి రాకుండా కప్పిపుచ్చారని అన్నారు. చివరికి ఒక పారిశుధ్య కార్మికుడు ధైర్యం చేసి ఫిర్యాదు చేస్తే ఆ విషయం నేడు బయట సమాజానికి తెలిసిందన్నారు. పవిత్రమైన ధర్మస్థలిలో ఇలాంటి సంఘటనలు జగడం సిగ్గు చేటు అన్నారు. ఆ సంఘటనపై వెంటనే విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.




సమావేశంలో పిఓడబ్ల్యూ డివిజన్ అలధ్య, కార్యదర్శులు లక్ష్మీ, పావని, డివిజన్ నాయకులు రేష్మ, శ్యామల, మరియమ్మ, సత్యమ్మ, నాగేంద్ర, మల్లేశ్వరి, మాలాంబి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు సోమవారం గ్రామం అంగన్వాడి 3వ కేంద్రంలో నిర్వహించారు

నేరేడుచర్ల, ఆగస్టు 4 / నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలం సోమవారం గ్రామంలో అంగన్వాడీ మూడో కేంద్రంలో ఘనంగా తల్లి పాలవారోత్సవాలు నిర్వహించారు పిల్లలకు తల్లిపాలు శ్రేయస్కరమని ఆరు నెలల పిల్లలకు తల్లి పాలు ఎదుగుదలని పెంచుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, ఐశ్వర్య, కళావతి, సంధ్య,అంగన్వాడి ఆయాలు సంతోషమ్మ, రత్నమ్మ, ఆశా వర్కర్లు, అనూష,కళావతి బాలింతలు, పిల్లలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరీక్షించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 04 (నిజం చెపుతాం)ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో బేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. కాలానుగుణ వ్యాధులు నియంత్రించేందుకు పకడ్బందీ ప్రణాళికలను అమలు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటికే మూడుసార్లు జ్వర సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. పెంబి మండలానికి జాతీయస్థాయిలోనే ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో కాంస్య పతకం రావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. అధికారుల సమిష్టి కృషితో ఈ విజయం సాధ్యమైందని అన్నారు. పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ జాతీయస్థాయిలో మంచి స్థానంలో నిలవడం లో ఫ్రంట్ లైన్ వర్కర్స్ కృషి గర్వించదగ్గదని అన్నారు. గవర్నర్ చేతుల మీదుగా కాంస్య పతకాన్ని స్వీకరించినందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ లను జిల్లా అధికారుల సంఘం తరపున సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు పెద్ద ఎత్తున అవయవదానానికి



మాుందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాకు చెందిన వైద్య, ఆరోగ్యశాఖ రిటైర్డ్ ఉద్యోగి జొన్న వినోద్ కుమార్ దంపతులు మరణానంతరం వారి దేహాలను నిర్మల్ వైద్య కళాశాలకు విద్యార్థుల శిక్షణ కొరకు దానం చేయనున్నట్లు తెలిపారు. తన దేహాన్ని మరణానంతరం దానం చేయడం ఎంతో గొప్ప విషయం అని తెలిపారు. దీని ద్వారా వైద్య కళాశాల విద్యార్థులకు శిక్షణ, శాస్త్రీయ పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో అవయవ దానానికి ముందుకు రావాలని అన్నారు. అవయవదానంతో ఎంతోమంది జీవితాలలో మరణానంతరం కూడా వెలుగును నింపవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా దేహాన్ని దానం చేయడానికి ముందుకు వచ్చిన వినోద్ కుమార్ దంపతులను కలెక్టర్ అభినందించారు. ఇంతకుముందే వారి కుటుంబం నుంచి శరీరాలను పలు వైద్య కళాశాలలకు దానం చేసినందుకు వారిని ప్రశంసించారు. ఆయనను అదనపు కలెక్టర్ల తో కలిసి పింఛనర్ల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ సన్మానించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ- టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మందడి అంజన్ కుమార్ యాదవ్...

**- బీసీ రిజర్వేషన్లు 42 శాతం సాధించేందుకు పోరాడుదాం...**

గండిపేట్, ఆగస్టు 4 (నిజం చెపుతాం): రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తామని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ మందడి అంజన్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో ఆయన పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ విషయంలో నిర్లక్ష్యం వహించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను అందజేయాలనే సంకల్పంతో కార్డుల జారీ ప్రక్రియను నిరంతరం కొనసాగించేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. ప్రజా పాలనలో ప్రజలకు మౌలిక వసతులను కల్పించేందుకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. రేషన్ కార్డులు కలిగి ఉన్నవారు



అందరికీ సన్నబియ్యం పంపిణీ చేయాలని దేశ చరిత్రలో మొట్ట మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ సన్న బియ్యం పంపిణీ పట్ల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, చాట సదానంద్, అశోక్, సిఎస్ సదానంద్, వెంకటేష్, ప్రీతి, నిజాముద్దీన్, మోయిన్, నవీన్, బాలకృష్ణ, నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యం

**- ఎస్ సేవా ఫౌండేషన్ చైర్మన్ ఎంఏ బేగ్**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 04(నిజం చెపుతాం)దేశాభివృద్ధిలో విద్యావంతుల పాత్ర చాలా గొప్పదని విద్యార్థులంతా ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత లక్ష్యాలు సాధించి దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎస్ సేవా ఫౌండేషన్ చైర్మన్ ఎంఏ బేగ్ అన్నారు. సోమవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్ లో 50వేల విలువగల ( వాలిబల్,క్రికెట్,షటిల్ స్కిప్పింగ్, చెస్ తదితర ) క్రీడా సామాగ్రి మరియు ఆంగ్ల నిఘంటువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల, గురువుల ఆశయ సాధన కోసం ముందుకు సాగితే సహృదయంతో ఉన్న దాతలు ముందుకు వస్తారని ఆయన తెలిపారు. తాను గతంలో చంద్రశేఖర్ ఆచార్యతో కలిసి ర్యాకల్,వాసర్ ఉన్నత పాఠశాలలో మూత్రశాలల నిర్మాణం,విద్యాసామాగ్రి తినే ప్లేట్లు,స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా బాలికల ఉన్నత పాఠశాలలో నోట్ పుస్తకాలు, ఇతర విద్యాసామగ్రిని గతంలో పంపిణీ చేశామన్నారు. ఈ విద్యా సంవత్సరం ఈ పాఠశాల విద్యార్థులందరికీ ఉపయోగపడే క్రీడా సామాగ్రి మరియు ఆంగ్ల



నిఘంటువులు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన జిహెచ్ఎం మన్మధ కిషోర్ కి ధన్యవాదములు అన్నారు. రాబోవు రోజుల్లో ఈ ప్రాంతంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఇన్చార్జి హెచ్ఎం యాదగిరి, ఎస్ సేవా ఫౌండేషన్ బాధ్యులు శ్రీనివాసు, మునీర్,చంద్రశేఖర్,సాయి దత్త ,సామాజిక కార్యకర్త చంద్రశేఖర్ ఆచార్య ఉపాధ్యాయులు అశోక్ గౌడ్, రాజశేఖర్,వెంకట్రావు, హమీద్, రాజయ్య, జైపాల్ రెడ్డి తదితరులు పాలుగోన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసి ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 04(నిజం చెపుతాం)నారాయణఖేడ్
మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన 5 వార్డ్ ఆప్తులు కంజాలపూర్ నర్సమ్మ భర్త సాయిలు గారి సిఎంఆర్ఎఫ్ 24000 వెయ్యుల రూపాయల చెక్కును లబ్ధిదారుకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,సోదరుడు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర నాయకులు వారితో పాటు వార్డ్ కాంగ్రెస్ నాయకుడు రమేష్ చౌహాన్ మాజీ ఎంపీపీ. ఈశ్వరప్ప. సంజీవ్ పటేల్ మాజీ సర్పంచ్ లు .బీ రాజు. అర్జున్ మాజీ ఎంపీటీసీ.తదితరులు ఉన్నారు.



# నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఐపీఎస్ హాజరై ప్రారంభించారు.

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 04 (నిజం చెపుతాం):- నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఐపీఎస్ హాజరై ప్రారంభించారు." తెలంగాణ ట్రాన్స్కో,డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ హాకీ టోర్నమెంట్,బ్రిడ్జి ఛాంపియన్ షిప్ ను పోలీస్ కమిషనర్ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్ ప్రారంభించారు.క్రీడల వలన మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం కాల్ గుతుందని సిపి అన్నారు.పోలీస్ పరేడ్ గ్రౌండ్ యందు తెలంగాణ ట్రాన్స్కో డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ హాకీ టోర్నమెంట్,బ్రిడ్జ్ ఛాంపియన్షిప్ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐపీఎస్ హాజరై ప్రారంభించారు. జరిగింది.ముందుగా సిపి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడం జరుగుతుందని ప్రతిరోజు కూడా వినియోగదారులతో పని ఒత్తిడికి లోనై ట్రాన్స్ఫార్మర్ ఫీజులు పోవడం, లైన్స్ సరి చేయడం,ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు విద్యుత్ పునరుద్ధరించడం. వివిధ పనుల్లో ప్రతినిత్యం నిమగ్నమైన మీకు ఇలాంటి క్రీడలతో మానసిక ఉల్లాసానికి ఉత్సాహంగా ఉంటుందని పేర్కొన్నారు.ఇలాంటి క్రీడలు ప్రోత్సహిస్తున్నటువంటి మీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గారికి అభినందనలు.ఇలాంటి క్రీడలు వల్ల ఉద్యోగ మధ్య తత్స సంబంధాలు ఏర్పడతాయని,దీంతో సౌభాతృత్వం ఏర్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా స్థానిక ఎస్ ఈ ఆపరేషన్ రాపల్లి రవీందర్ వహించారు,ఎస్ ఈ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల ట్రాన్స్కో డిస్కం హాకీ టోర్నమెంట్ విచ్చేసిన క్రీడాకారులకు స్వాగతం క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ మన ఐక్యత మత్యాన్ని చాటాలని కోరారు.ఈ క్రీడలు రెండు రోజుల పాటు పోలీస్ పరిరక్షణలో జరగనున్నాయి.ఈ సందర్భంగా విద్యుత్ సౌదా జట్టు కెప్టెన్ శ్రీనివాస్ రెడ్డి అసిస్టెంట్స్ అకౌంట్ ఆఫీసర్ సామాజిక సేవా కార్యక్రమంలో కరోనా



సమయంలో కార్యక్రమా పాల్గొన్నందుకు అమెరికన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్.పొద్దున ఎందుకు కమిషనర్ ఆఫ్ పోలీస్,,అతిథులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఆపరేషన్ కామారెడ్డి శ్రావణ్ కుమార్,ఎస్ ఈ ఓఎంసీ పివి రావు, అడిషనల్ డిసిపి కే రామచంద్రరావు,రాష్ట్ర స్పోర్ట్స్ ఆఫీసర్ జగన్నాథ్,డీ ఈ లు ఏ రమేష్,విక్రమ్,టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ఏడి ఈ తోట రాజశేఖర్ ఏ ఏ ఓ గంగారం నాయక్ జే ఏ ఓ సురేష్ కుమార్ ఏ డి ఈ ఆర్ బాలేష్ కుమార్ శంకర్ నాయక్ స్పోర్ట్స్ సెక్రెటరీ ఏ గోపి,పిఓ పోశెట్టి,స్పోర్ట్స్ కౌన్సిల్ ఉత్తం,దినేష్,మూర్తి, సునీత,సీనయ్య,వివిధ సంఘాల నాయకులు రాజేందర్,పి.గంగాధర్,చెన్నయ్య,ఐదు జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.నిజామాబాద్ విద్యుత్ సౌదా నల్గొండ కరీంనగర్ వరంగల్ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం చేత ఫుడ్ పాయిజన్

ఆగస్టు 4 (నిజం చెప్తాం) ఈరోజు కల్లూరు ఎస్టీ గిరిజన హాస్టల్ను సందర్శించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేలూరి చిన్న ఏసు ఈరోజు కల్లూరు గిరిజన హాస్టల్ విద్యార్థులకు హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం చేత ఫుట్ పాయిజన్ ఉదయం అల్పాహారం తీసుకున్న ఎనిమిది గంటల నుండి పదుల సంఖ్యలో 78 మంది పిల్లలు అవస్థతకు గురై ఉన్నారు ఎనిమిది నుండి 16 సంవత్సరాల పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అందుచేత ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు యొక్క హాస్టల్ పిల్లల్ని గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ప్రతిచోట హాస్టల్లో ఇదే పరిస్థితి నెలకొంది అందుచేత ప్రభుత్వం వారు హాస్టల్ నడిపే వారిపై తగిన చర్యలు తీసుకొని ఈరోజు జరిగిన ఎస్టి హాస్టల్ వాటిని వెంటనే సస్పెండ్ చేయాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ చిన్న ఏసు చెప్పటం జరిగినది



# నాలుగు బంగార పతకాలు సాధించిన సిటీ స్టైల్ జిమ్

**- క్రీడాకారుడు డివిశంకర్ రావు.**
**- సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి.**

భద్రాచలం ఆగస్టు 4(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆగస్టు 2వ తారీఖు నుండి ఆగస్టు 7 వరకు కేరళలో నిర్వహించే జాతీయస్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీస్టైల్ జిమ్ కు చెందిన డివి శంకర్రావు అనే 73 సంవత్సరాల క్రీడాకారుడు బైపాస్ సర్జరీ అయినా కూడా లెక్కచేయకుండా 6 నెలల ఆనతి కాలంలోనే జిల్లా రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధించడమే కాకుండా జాతీయస్థాయిలో 83 కేజీల విభాగంలో నాలుగు బంగారు పతకాలు సాధించడం జరిగింది. స్క్వాట్స్ విభాగంలో 60 కేజీలు బరువెత్తి బంగారు పతకం, మరియు బెంచ్ ప్రెస్ విభాగంలో 60 కేజీల బరువెత్తి బంగారు పతకం , మరియు డెడలిఫ్ట్ విభాగంలో100 పేజీల బరువెత్తి బంగారు పతకం ఈ మూడు కలిపి 220 కేజీల బరువెత్తి టోటల్ మొత్తం మీద కూడా కలిపి మరో బంగారు పతకం రావడం చేత తెలంగాణ రాష్ట్రానికి నాలుగు బంగారు పతకాలు తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా డివిశంకర్ రావు మాట్లాడుతూ నన్ను అతి తక్కువ ఆరు నెలల ఆనతి కాలంలోనే బైపాస్




సర్జరీ అయినప్పటికీ దాన్ని దృష్టిలో ఉంచుకొని కూడా నాకు కఠోర శిక్షణ ఇచ్చినటువంటి కోచ్ జివి రామిరెడ్డి కి మరియు మరో ఇంటెన్సివ్ ట్రైనర్ అయినటువంటి డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ కి దీనికి సహాయ సహకారాలు అందించిన మహంతి వెంకటకృష్ణాజీకి గుగులోతు శోభన్ నాయక్ కు మరియు శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం, భద్రాద్రి కళాభారతి, వాకర్స్ అసోసియేషన్,మరియు పట్టణ ప్రముఖులు,రాజకీయ నాయకులు, తనకు సహకరించిన యావత్ ప్రజానీకానికి,ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెయిన్ రోడ్డు హైస్కూల్ స్థలంలో నిర్మించాలని

**- జిల్లా జాయింట్ కలెక్టర్,కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.పి.డి.ఎస్ యు.**

భద్రాచలం ఆగస్టు 4(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఇల్లందు పట్టణంలోనిప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్ రోడ్ హై స్కూల్) స్థలంలో నిర్మించిన షాపుల కిరాయిని పాఠశాలకి ఇవ్వాలని, అదేవిధంగా షాపుల నిర్మాణ ప్రారంభంలో ఇల్లందు మున్సిపల్ అధికారులు మరియు నాటి చైర్మన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ సోమవారంప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి.డి.ఎస్.యూ ప్రధాన కార్యదర్శి జే గణేష్,మాట్లాడుతూగత ప్రభుత్వం హరితహారం పేరుతో ప్రభుత్వ పాఠశాల స్థలాలలో మొక్కలు నాటగా, ఇల్లందు పట్టణ నడి ఒడ్డున గల ఎంతో చరిత్ర కల్గిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్ రోడ్ హై స్కూల్) స్థలాన్ని పట్టణ అభివృద్ధి పేరుతో పాఠశాల స్థలంలో షాపులను నిర్మించారు. షాపుల నిర్మాణ ప్రారంభ దశలో విద్యార్థులు,విద్యార్థి సంఘాలు పాఠశాల స్థలం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని, పాఠశాల స్థలంలో విద్యాశాఖ కాకుండా ఇతర ఏశాఖలు కూడా ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు అని పాఠశాల స్థలాన్ని పాఠశాల కోసమే వినియోగించుకోవాలని వినతులు, ఆందోళనలు చేపట్టడం జరిగింది. ఇ విషయమై పాఠశాల పూర్వ విద్యార్థులు కూడా స్పందించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నాటి మున్సిపల్ చైర్మన్ మరియు అధికారులు పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆ



స్థలంలో నిర్మించిన షాపుల ద్వారా వచ్చే కిరాయిని పాఠశాల అభివృద్ధికి కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ షాపులు ప్రారంభమై మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ అణా పైసా పాఠశాల అభివృద్ధికి కేటాయించలేదు. కొన్ని షాపులు నిరుపయోగంగానే ఉన్నాయి. ఈ సమస్య పరిష్కారం చేయాలని ఇల్లందు మున్సిపల్ కమీషనర్, మండల విద్య శాఖ అధికారులకు కూడ వినతి పత్రం ద్వారా తెలియజేశాం అని కావున తక్షణం మూడు సంవత్సరాల కిరాయితోపాటు ఇకనుంచి ఆ షాపుల కిరాయిలను పాఠశాలకే ఇవ్వాలని కోరూతున్నాట్లు, పాఠశాల అభివృద్ధికిసహకరించాలని కోరుతున్నట్లు లేని పక్షంలో ఆందోళన చేపడుతాం వారుతెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా నాయకుడు వి.విజయ్ డి.అరుణ్ జె.చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతు విజ్ఞాన యాత్ర

మధిర ఆగస్టు 4,నిజామ్ చెపుతాం మధిర డివిజన్ పరిధిలో బోనకల్ చింతకాని మండలాల రైతులకు ఆయిల్ పామ్ సాగుపై, వ్యవసాయ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతు విజ్ఞాన యాత్ర నిర్వహించారు, రైతు విజ్ఞాన యాత్ర లో సత్తుపల్లి మండలంలో బేతుపల్లి గ్రామంలో గల ఆయిల్ పామ్ తోటలను సహాయ వ్యవసాయ సంచాలకులు(మధిర) స్వర్ణ విజయ చంద్ర ఆధ్వర్యం లో సందర్శించడం జరిగింది.ఈ క్షేత్ర సందర్శనలో ఆయిల్ పామ్ సాగులో అనుభవజ్ఞులైన రైతుల ద్వారా వారు చేపట్టే యాజమాన్య పద్ధతులు ఆయిల్ పామ్ సాగు చేయడం వలన పొందే ప్రయోజనాలు గురించి తెలియజేసారు, ఆయిల్ పామ్ లో సాగు చేస్తున్నటువంటి అంతర పంటల సాగు వక్క, మిరియాలు, కోకో వంటి పంటల సాగు ,పొందే ఆదాయం గురించి వివరించారు,అదే విధంగా దమ్మపేట మండలం లో గల అప్పారావుపేట నందు గల ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ సందర్శించడం జరిగింది.ఈ సందర్శనలో రైతులకు ఫ్యాక్టరీ సిబ్బంది ద్వారా ముడి పామ్ ఆయిల్ ఉత్పత్తి విధానం ఆయిల్ దిగుబడి గురించి రైతులకు తెలియజెప్పారు,రైతు విజ్ఞాన యాత్రకు వచ్చిన రైతులు, క్షేత్ర సందర్శనలో ఆయిల్ పామ్ సాగు చేపట్టడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం వలన ఆయిల్ సాగు చేయడానికి సుముఖత వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు



పసునూరి వినయ్ కుమార్ (బోనకల్), సోములపల్లి మానస(చింతకాని), ఉద్యాన వన అధికారి(మధిర) విష్ణు, వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, నాగినేని నాగసాయి, బోయినపల్లి రాము, మురికిపుడి తేజ, బద్దల కార్తీక్, ధారగాని కళ్యాణి, షేక్ అయేషా ఫాతిమా, ఎమ్.డి తాహియా నౌషీన్, ఆయిల్ పామ్ ఏరియా అధికారి బి. నరేష్ ,బోనకల్, చింతకాని మండలాల రైతులు పాల్గొన్నారు.

# మణుగూరు వంద పడకల హాస్పిటల్ లో బ్లడ్ డొనేషన్ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

భద్రాచలం ఆగస్టు 4(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గిరిజన ప్రాంతంలో గిరిజన నేతలు మరియు గిరిజనులు ఎక్కడో మారుమూల ప్రాంతం లో జీవిస్తున్న ప్రజలకు గర్భిణి స్త్రీలు వారి ప్రసవ సమయంలో పడుతున్న ఇబ్బందులకు అనుకోకుండా ప్రమాదవశాతం మరణిస్తున్న ప్రజలకు ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్న వారికి ఎక్కడి నుంచో, వేల రూపాయలు ఖర్చుపెట్టి,బ్లడ్ తెప్పించిలోపు వారు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని.అందుకే మణుగూరులో బ్లడ్ నిల్వ చేసే స్టోరేజీని ప్రారంభించామని ప్రజలకు నిత్యం ఉచితంగా రక్తం అవసరం ఉన్నవారికి మణుగూరు సూపర్డెంట్ ని సంప్రదిస్తే వారికి కావలసిన బ్లడ్ అందుబాటులో ఇస్తారని, కావున ప్రజలు ప్రభుత్వ హాస్పటల్లో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని. వైద్యం అందించే డాక్టర్లు అందుబాటులో ఉ



న్నారని. కలెక్టర్ అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రవిబాబు , సూపర్డెంట్, సునీల్ ఆర్ఎం. ఎండిఓ శ్రీనివాసరావు ఎంపీడీవో తాసిల్దార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్దే లక్ష్యంగా ఆల్ ఇండియా యూత్ ఫేడరేషన్ పనిచేస్తుంది

**- గ్రామ పరిపాలన ప్రభుత్వ అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి - అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా ఉ పాధ్యక్షులు ఎనమల్ల నవీన్**

డిండి ఆగష్టు 04 నిజంచెపుతాం :గ్రామ పరిపాలన ప్రభుత్వ అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలనీ అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం తవక్లాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని,వారు నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని, లేనియెడల పై అధికారుల దృష్టికి తీసుకుపోతామని హెచ్చరించారు .విధులకు హాజరు కాని అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలనీ అన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నల్లబోతుల మహేష్,కార్యదర్శిగా గోద




మహేష్,కోశాధికారి ఎండి షమీద్, ఉపాధ్యక్షులు గంట శేఖర్,సహాయ కార్యదర్శిగా ఎండిఆదిల్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో (ఏఐటియు సి)జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు,సిపిఐ తవక్లాపూర్ గ్రామశాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి, ఏ ఐ. వై,ఎఫ్.మండల అధ్యక్షులు ఎలిమినేటి నరేష్,మిద్దె సందీప్, ఎండి ఈసా, చెనమోని గణేష్,నూనె మల్లేష్,నారిమల్ల కిరణ్,యాతం సైదులు,మీనుగా నవీన్,కడారి జశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# గురుస్వామి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం

ఆలేరు ఆగస్టు 4 (నిజం చెపుతాం) గరికపాటి సత్యనారాయణ గురుస్వామి రెండవ వర్ధంతి పురస్కరించుకొని వారి శిష్యబృందం మరియు అయ్యప్ప సేవా సన్నిధానం స్వాములు కలిసి ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి,బస్టాండ్ మరియు రైల్వే గేట్ పరిసర ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సేవా కార్యక్రమానికి గురుస్వామి సతీమణి లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గురుస్వామి శిష్య బృందానికి చెందిన సోమయ్య,సందీప్,కృష్ణ,కాశి,విష్ణు,రాజేష్,సాయి,గుమ్మడి ప్రభాకర్,ఆంజనేయులు,పల్లె శ్రీనివాస్ గౌడ్,వెంకటేష్ తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సమాజంలోని అవసరమున్న వారిని చేరుకోవడంలో



ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రేరణగా నిలుస్తాయని పాల్గొన్న వారు భావనలు వ్యక్తం చేశారు.

# గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు, రిమాండ్

తంగళ్లపల్లి, ఆగస్టు 4, (నిజం చెపుతాం) సిరిసిల్ల రూరల్ సిఐ కె మొగిలి తెలిపిన వివరాల ప్రకారం, నిన్న తంగళ్ళపల్లి ఎస్ఐ ఎం.ఉపేంద్ర చారికి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు తన సిబ్బంది యుక్తంగా తంగళ్ళపల్లి గ్రామ శివారు వద్ద గల స్మశాన వాటికకు వెళ్లగా అక్కడ ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ముతుండగా వారిని పట్టుకుని విచారించగా వారి పేర్లు.1). ఎండి సాదిక్, ముస్లిం, గ్రామం బద్దెనపల్లి, 2). తంగళ్ళపల్లి రాజేష్, కులం అవుసుల, గ్రామం బద్దెనపల్లి చెందిన వారి పట్టుకొని విచారించి, వీరు గత కొంతకాలంగా తంగళ్ళపల్లి చుట్టుపక్కల గ్రామాలలో గంజాయి తాగేవారికి అమ్ముతున్నట్లుగా తెలిసింది. ప్రస్తుతం వీరి ఇద్దరు వద్ద నుండి 120 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని విచారణ అనంతరం ఇద్దరు నేరస్తులను ఈరోజు సిఐ గారు, గౌరవ సిరిసిల్ల కోర్టుకు రిమాండ్ కు పంపించడం జరిగిందని ఈ సందర్భంగా సిఐ గారు గంజాయి కేసులో నిందితులను చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న తంగళ్ళపల్లి ఎస్ఐ ని, ఎఎస్ఐ ఆర్ రవీందర్ ను కానిస్టేబుల్స్ అయినా నరేందర్, ప్రశాంత్,




శ్రీకాంత్, సందీప్, అబ్బాస్ అలీ, రామ్మోహన్, లను ఈ సందర్భంగా అభినందించడం జరిగిందని సిఐ కె.మొగలి గారు తెలిపినారు. సందర్భంగా ఎస్సై ఉపేంద్ర చారి మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలంలో ఎవరైనా గంజాయి సేవించిన లేదా గంజాయిని విక్రయించిన వారి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గంజాయి సేవించిన విక్రయించిన వారి వివరాలను ప్రజలు మా పోలీసు వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుచున్నామని తెలిపారు.

# ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీకి షాక్..

దేశ రాజధాని ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితిపై తీవ్ర ఆందోళన కలిగించే ఘటన చోటుచేసుకుంది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే వీఐపీ ప్రాంతంలోనే ఓ పార్లమెంట్ సభ్యురాలికి చేదు అనుభవం ఎదురైంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీ సుధా రామకృష్ణన్ సోమవారం ఉదయం మార్నింగ్ వాక్ చేస్తుండగా, ఓ దుండగుడు ఆమె మెడలోని గొలుసును లాక్కెళ్లాడు.వివరాల్లోకి వెళితే.. ఢిల్లీలోని చాణక్యపురి ప్రాంతంలో ఉన్న తమిళనాడు భవన్ సమీపంలో సుధా రామకృష్ణన్ నివాసం ఉంటున్నారు. ఎప్పటిలాగే సోమవారం ఉదయం తన అధికారిక నివాసం బయట ఆమె వాకింగ్ చేస్తుండగా ఈ ఘటన జరిగింది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నేరెళ్ళలో కేటీఆర్ సేన గ్రామ కమిటీ ఏర్పాటు

తంగళ్లపల్లి, ఆగస్టు 4, ( నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం నేరెళ్ళ గ్రామంలో కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ అద్వార్యములో గ్రామ శాఖ అధ్యక్షునిగా నమిలికొండ అనిల్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు 420 అబద్ధపు హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హామీలు అమలయ్యే వరకు పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో ఆదరణ కరువయ్యే సుప్రీం కోర్టు చెప్పిన ఇంకా ఎలక్షన్ నోటిఫికేషన్ జాప్యం చేస్తున్నారు అని తెలిపారు. బంగారం. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అందరూ ఎపుడూ ఎలక్షన్ పెట్టిన సిద్ధంగా ఉన్నారని కచ్చితంగా అధికారం లోకి రాబోయేది బిఆర్ఎస్ పార్టీ నే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోడూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు దొంతీనేనీ చందు రావు, కోలా గోపాల్, మాజీ ఎంపీటీసీ మీసాల కృష్ణ, కలకుంట్ల వెంకట్రావు, యువనాయకులు




బంటు రావి, దాసరి రాజు, సంతోష్, జాన్, వంశీ, మహేష్, భాస్కర్, కొమురయ్య, నితిన్, విజయ్, వినోద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రంలో "తల్లిపాల వారోత్సవాలు"..

వేములవాడ,ఆగస్టు, 04,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణం మార్కండేయనగర్ గాంధీనగర్ బద్దిపోచమ్మ వీధి లో ఐసీడీఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు సుప్రవైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు పర్యవేక్షణలో జరిగిన "తల్లిపాలు వారోత్సవం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమంలోనితల్లులు పాలిచ్చే స్త్రీలు తల్లి పాల ప్రాముఖ్యతను చెప్పడంకొలొస్ట్రమ్ (మొదటి పాలు) యొక్క వివరణ మరియు దానిలో విటమిన్లు (ఏడిఈకే) మరియు రోగనిరోధక శక్తి కోసం ప్రతిరోధకాల సమృద్ధిగా ఉ ఒటుంది శిశువులకు మొదటి ఆరు నెలలు నీరు లేదా ఇతర ద్రవాలు ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచన అంగన్వాడీ టీచర్లు జ్యోతి శ్రీవాణి మునేమ్మ ఆశా వర్కర్లు తల్లులు గర్భిణీ స్త్రీలు ఆయాలు బాలికలు పిల్లలు తదితరులు హాజరయ్యారు.





# నాసిరకంగా డ్రైనేజీల నిర్మాణం...

గూడూరు ప్రతినిధి ఆగస్టు 04 నిజం చెబుతాం గత 15 రోజుల క్రితం నిర్మించిన డ్రైనేజీలు రాత్రి కురిసిన వర్షానికి చల్లాచెదిరి విరిగి పడిపోయాయి. గ్రామస్తులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే నాసిరకంగా డ్రైనేజీనీ నిర్మించినట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే గూడూరు మండలంలోని ఎస్సీ కాలనీలో సైడ్ కాలువల పనులు మొదలుపెట్టి వాటి నాణ్యతను కూడా పట్టించుకోకపోవడంతో విశాలాంధ్ర 'నిర్లక్ష్యంగా డ్రైనేజీల నిర్మాణం' శీర్షిక ద్వారా 15 రోజుల క్రితం ప్రచురించడం జరిగింది. డ్రైనేజీ నిర్మాణ పనులను అధికారులు ఇంతవరకు పరిశీలించినట్లు లేవు. ఐదు లక్షలతో మంజూరైన డ్రైనేజీ నిర్మాణం నత్తనడకన సాగుతూ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే వరద తాకిడికి కూలిపోయి అస్తవ్యస్తంగా తయారైందని కాలనీవాసులు కాంట్రాక్టర్ పై మండిపడుతున్నారు. కాంట్రాక్టర్ డ్రైనేజీ నిర్మించి కనీసం పులి వారిని పెట్టి నీళ్లను కూడా కొట్టడం లేదని అలా అయితే కూలిపోయే ప్రమాదం ఉన్నదని మాజీ వార్డ్ మెంబర్ హెచ్ శివ గత పది రోజుల క్రితం హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినా కూడా ఇంతవరకు కాంట్రాక్టర్ తన పని తానూ చేసుకుంటూ వెళ్తూ నిమ్మకు నీరు ఎత్తెనట్టు వ్యాధిస్తున్నారని కాలనీవాసులు



గుసగుసలాడుతున్నారు. కాలనీ అభివృద్ధి కోసం మంజూరైన ఈ డ్రైనేజీ నిర్మాణం ఏ ఉద్దేశంతో మొదలుపెట్టి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామ పెద్దలు కాంట్రాక్టర్ పై చర్య తీసుకొని అధికారులు తక్షణమే జరిగిన నష్టాన్ని పూడ్చి వెంటనే నష్టం జరిగిన స్థానంలోనే మళ్లీ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులకు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల కోరుతున్నారు.

# ఉపాధ్యాయుడి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం


గూడూరు ప్రతినిధి ఆగస్టు 04 నిజం చెబుతాం గూడూరు మండలం సీతానగరం ఏహెచ్ఎస్ పాఠశాల వార్డెన్ బాలాజీ పై విద్యార్థి బంధువులు దాడి చేయడాన్ని , మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. విద్యార్థి సిగరెట్ తాగుతున్నాడని మందలించిన వార్డెన్ ను విద్యార్థి బంధువులు వచ్చి భౌతిక దాడి చేయడం చాలా దారుణం, ఇలా అయితే సమాజంలో ఉపాధ్యాయులకు గౌరవం, రక్షణ కరువైందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీజీహెచ్ఎం సంఘ నాయకులు పులుసం శ్రీనివాస్, టిడబ్ల్యూ టియు సంఘ నాయకులు ఈ సం సురేంద్రరావు ఏ టి ఎఫ్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు టిపిటిఈ మండల అధ్యక్షులు



ఆదినారాయణ, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు రమేష్ డి టి ఎఫ్ మండల అధ్యక్షులు చందా, మరియు మిగతా ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని తీవ్రంగా ఖండించారు.

# ఐదవ డివిజన్ లో.. పలు అభివృద్ధి పనులు

రామగుండం ఆగస్టు 4, (నిజం న్యూస్) ముఖ్య అతిథిగా.. మహంకాళి స్వామిరామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్.రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు,స్థానిక 5వ డివిజన్ లో రూ.6 లక్షల వ్యయంతో చేపట్టిన యు.జి.డి(అండర్ గ్రౌండ్)డ్రైన్ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి విచ్చేసి, పనులకు శంకుస్థాపన చేశారు.శాసనసభ్యులు ఎం. ఎస్.రాజ్ ఠాకూర్ నాయకత్వంలో..అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని,ప్రజల అవసరాలకు అనుగుణంగా తక్షణమే స్పందిస్తూ,పలు కార్యక్రమాలు చేపడుతున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో 5వ డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్,లింగస్వామి,ముస్తఫా కాంగ్రెస్ పార్టీ ముఖ్య



నాయకులు,యువజన నాయకులు,మహిళా నాయకులు,స్థానిక కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతంగా సాగిందని నిర్వాహకులు తెలిపారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**- దనపు కలెక్టర్ డి.వేణు**

రామగుండం ఆగస్టు 4,(నిజం న్యూస్)అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని, అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన పర్వీన్ తన భర్త కుద్బోద్దీన్ కు ఇటీవలే ప్రమాదం జరిగి కాలు తీసివేయడం జరిగిందని,తమకు కుటుంబ పోషణ కష్టంగా ఉ ఒదని, సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల (మహిళలు)లో వాచ్మెన్ ఖాళీగా ఉందని అట్టే అవుట్సోర్సింగ్ నౌకరి తనకు ఇప్పించాలని కోరుతూ..దరఖాస్తు చేసుకోగా వారధి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పోచమ్మ కాలనీ కు చెందిన జి.రమేష్ తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలను కోరుతూ,దరఖాస్తు చేసుకోగా పి.డి. డి.ఆర్.డి.ఏ కు



రాస్తూ..అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నంది మేడారం గోపాల్ రావు పేట గ్రామాలకు చెందిన రైతులు గోలివాడ నుండి గోపాలరావు పేట వరకు ఉన్న రోడ్డు పనులు మధ్యలోనే ఆగిపోయాయని, వాటిని పూర్తి చేయాలని కోరుతూ.. దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ధర్మారం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో.. సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రంగనాయక స్వామివారి దర్శనం చేసుకున్న మాజీ మంత్రి

**- తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు మహబూబ్నగర్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ చర్లకోళ్ల లక్ష్మారెడ్డి**

జడ్చర్ల ఆగస్టు4, (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపల్ పరిధి పెద్దగుట్ట శ్రీ రంగనాయక స్వామి దేవాలయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకోవడం జరిగింది కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ దేవాలయ కమిటీ అధ్యక్షులు కాల్వ రాంరెడ్డి కమిటీ సభ్యులు, మరియు మున్సిపల్ కౌన్సిలర్స్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు



తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రాష్ట్ర ముదిరాజ్ మహిళా అధ్యక్షురాలిని సన్మానించి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల ఆగస్ట్ 4 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, మహబూబ్నగర్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, డాక్టర్ చర్లకోల్ల లక్ష్మారెడ్డి జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ కి,తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహిళ సంఘం అధ్యక్షురాలిగా పదవి వచ్చిన సందర్భంగా, వారిని శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ పెద్దలు పిట్టల మురళి , టైగర్ నరసింహ , తదితర ముదిరాజ్ బంధుమిత్రులు పాల్గొని అధ్యక్షురాలు లక్ష్మీ రవీందర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.



# తల్లిపాల వారోత్సవాలు నిర్వహించిన,ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజలి





రామగుండం ఆగస్టు 4, (నిజం న్యూస్) పెద్దపల్లి జిల్లా అంతర్గా మండలం మండల కేంద్రంలో..సిడిపిఓ అలేఖ్య పటేల్ ఆదేశానుసారం ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ అంజలి ఆధ్వర్యంలో..ముఖ్య అతిథి అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ అధ్యక్షతన అంగన్వాడి మండల్ లెవెల్ తల్లి పాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ... గర్భిణీలు,బాలింతలు వారికి పుట్టినటువంటి, పుట్టబోయే పిల్లల కోసం ఆకుకూరలు, పప్పులు,పాలు సంబంధిత ఆరోగ్యవంతమైన ఆహారం ప్రతిరోజు తప్పకుండా తీసుకోవాలని,గర్భిణీలు ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే కావాలని,మీకోసం ప్రభుత్వ ఆసుపత్రుల ప్రభుత్వ డాక్టర్లు నిరంతరం పనిచేస్తూ..ఉంటారని అలాగే మీ ఊరిలో కి ప్రతిరోజు ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు వచ్చి మీరు ప్రతిరోజు సరైన ఆహారం తీసుకుంటున్నారా లేదా,సరిగా క్రమం తప్పకుండా మందులు వాడుతున్నారా లేదా, అనేది మీ ఇంటి వద్దకు వచ్చి చూసుకోవడం జరుగుతుందని, కావున ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ ఆసుపత్రి లోనే ప్రసవం కావాలని,బిడ్డకు తల్లికి సురక్షితమని ప్రైవేటు ఆస్పిటల్ వద్దు, ప్రభుత్వ ఆస్పటల్ ముద్దు అనే నినాదంతో..ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని,ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది,ఏ ఎన్ ఎం లు,ఆశ వర్కర్లు మీకు అందుబాటులో ఉంటూ..మీ యోగక్షేమాలు తప్పక చూస్తారని,అంగన్వాడి కేంద్రంలో మీకు వచ్చేటువంటి, ఇచ్చేటువంటి బాలామృతం, కోడిగుడ్లు,పప్పు దినుసులు నెల,నెల తప్పక తీసుకోవాలని అలాగే బిడ్డ ప్రసవం అయిన తర్వాత తప్పకుండా,తల్లి తన ముర్రు పాలు పాపకు ఇచ్చినప్పుడే పాప ఆరోగ్యవంతంగా, సురక్షితంగా ఉంటుందని ప్రసవించిన ప్రతి ఆడపడుచు..కూడా తప్పక ముర్రు పాలు పట్టించాలని,డబ్బా పాలుగాని,ఇతర పాలు కానీ తెచ్చి బిడ్డకు ఇవ్వకూడదని,మీకు ప్రసవం తర్వాత పాలు పెరగాలన్న, ఆరోగ్యవంతంగా ఉండాలన్న గర్భినిగా నెలలు నిండిన తర్వాత,తప్పక మీరు ఆకుకూరలు,పప్పు దినుసులు,పాలు సంబంధిత ఆహారం ప్రతిరోజు తీసుకున్నప్పుడే.. మీరు ఆరోగ్యవంతంగా ఉంటారని,జన్మించే పాపకు పాలు కూడా రావడం జరుగుతుందని,అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్,ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజలి, అంతర్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో.. మండల లెవెల్ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు,ఆశా వర్కర్లు,గర్భిణీలు, బాలింతలు,స్కూల్ పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడలో వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో మెడిసిన్ పంపిణీ వర్షాకాల వ్యాధుల నివారణకు చర్యలు

**- సంస్థ జిల్లా సంఘటన మంత్రి వాసం రమేష్**

కొత్తగూడ మండల రిపోర్టర్ ఆగష్టు4(నిజం న్యూస్)వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల నివారణలో భాగంగా వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో మెడిసిన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా సంఘటన మంత్రి వాసం రమేష్ మాట్లాడుతూ, ఏజెన్సీ మండలాల్లో నివసించే పేద ప్రజలకు కనీస వైద్య సదుపాయాలు లేకపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ పరిషత్ జిల్లా అధ్యక్షులు కల్తీ ఎల్లయ్య, గంగారం మండల అధ్యక్షుడు సతీష్, మూడు మండలాల ఏకోపాధ్యాయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఏ ఎస్ ఎచ్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ మరియు వార్డెన్ పెనిక ప్రభాకర్, జగన్, అనూష గారు, గర్ల్స్ వార్డెన్ మల్లెల భాగ్య గారు హాజరై మెడిసిన్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కొత్తగూడ గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నల్లబెల్లి మండలంలో ఘనంగా మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం





**- ఇంటింటికీ బీజేపీ పథకాలపై ప్రచారం**
**- ప్రముఖ నేతలు పాల్గొనటం విశేషం**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 4(నిజం న్యూస్)భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు నిర్వహించిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నల్లబెల్లి మండలంలో ఘనంగా జరిగింది. మండల అధ్యక్షులు తడుక వినయ్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికీ బీజేపీ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జాతీయ కౌన్సిల్ మెంబర్, మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు గారు, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ గారు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి, స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇంటింటికి తిరిగి బీజేపీ పాలనలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామాలు, టాయిలెట్లు, ఎరువుల సబ్సిడీలు, ఉచిత బియ్యం, పౌష్టికాహారం, ముద్రా లోన్స్, పీఎం విశ్వకర్మ, సీసీ రోడ్లు, వీధి లైట్లు, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి వంటి పథకాలు కేంద్ర ప్రభుత్వమే అమలు చేస్తుందని వివరించారు. దేశ రక్షణలో ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో పహల్గాం దాడికి ప్రతిచర్యగా పాకిస్తాన్ సరిహద్దుల్లోని స్థావరాలపై బాంబులు వేసిన ఘనత ఆయనదే అన్నారు. ఆర్థికంగా భారత దేశం నాలుగో స్థానానికి చేరుకుందనీ అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా ముందుకు సాగుతున్నదనీ తెలిపారు. తెలంగాణలో గత ప్రభుత్వాలు ప్రజలకు వాస్తవ సంక్షేమం అందించకపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని, ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన 6 గ్యారెంటీల్లో ఒక్కటికీ జీవం లేకుండా ప్రజలను మోసం చేస్తున్నదనీ ఆరోపించారు. కాబట్టి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి గ్రామాలను అభివృద్ధి మార్గంలో నడిపించాలనే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నల్లబెల్లి మండల ప్రభారి నాంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా శ్రీను, జిల్లా కార్యదర్శి తడుక అశోక్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ ఓబీసీ 10వ మహాసభ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

**- ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 4(నిజం న్యూస్)ఈ నెల 7వ తేదీన గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ వాల్ పోస్టర్లను వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం గిర్నిబావి లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెండ్యాల రాజు మాట్లాడుతూ జనాభాలో 56 శాతం ఉన్న బీసీ కులాలకు జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుడ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ నెల 7వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న నేతృత్వంలో గోవా లో జరిగే అఖిల భారత ఓబీసీ 10వ సభలకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీసీ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల నాయకులు కదారి సురేష్ యాదవ్, కొత్తపల్లి శివ, బోనగిరి స్వామి ముదిరాజ్, కొలిపాక సుధాకర్,మద్దెల కొమురయ్య యాదవ్, ఆలేటి నాగరాజు, నాగెల్లి విజయ్ కుమార్, గాజుల భరత్, సాంబయ్య లు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు ప్రత్యేక ఏర్పాట్లు

**- మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్**
**-సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్**



తొర్రూరు ఆగస్టు 04(నిజం చెప్పుతాం)బోనాల పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ అన్నారు సోమవారం అంబేద్కర్ నగర్లోని ముత్యాలమ్మ టెంపుల్ దగ్గర సి ఐ గణేష్ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పానుగోటి సోమేశ్వరరావు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బోనాల పండగ ధార్మిక ఉత్సవాలకు మణిహారం మాతృ శక్తికి అంకితమైన ఈ బోనాల ఉత్సవం నగరానికి ఆధ్యాత్మిక వెలుగు నింపుతుందని అని అన్నారు తొర్రూర్ భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని శానిటేషన్. త్రాగునీరు. విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాట్లలో ఇప్పటికే మున్సిపల్ సిబ్బంది నిమగ్నమయ్యారని అని అన్నారు కావున భక్తులు తీసుకువచ్చే బోనాలు అమ్మవారికి సమర్పించి ఆనందంగా పండగను జరుపుకోవాలని కోరారు. సీఐ గణేష్ మాట్లాడుతూబుధవారం జరిగే బోనాల పండుగ తొర్రూరు పట్టణ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఇది కేవలం భక్తి భావన మాత్రమే కాదని ఒక కుటుంబ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే సందర్భం అని అన్నారు. పోతరాజుల ఆటలు డప్పులు నృత్యాలు మతపరమైన ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తాయని కావున తొర్రూరు పట్టణ ప్రజలు టెంపుల్ కి వెళ్లేదారిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు సహకరించాలని టెంపుల్ మొత్తం సీసీ కెమెరా సర్వే లైన్స్ లో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్ మున్సిపల్ మాజీ చైర్మన్ రామచంద్రయ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ మచ్చ సురేష్ కాంగ్రెస్ నాయకులు దొంగరీ శంకర్. బిజ్జాల అనిల్. మనోహర్. కుశాల్ అశోక్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట డివిజన్‌లో పద్మశాలిల సభ్యత్వ నమోదులో విశేష స్పందన

**- వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాంపెల్లి లింగమూర్తి**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 4(నిజం న్యూస్)అఖిల భారత పద్మశాలి సంఘం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగంగా సాగుతోంది. ఈరోజు పట్టణ కమిటీ అధ్యక్షులు గాజుల సాంబయ్య నేత గారి నేతృత్వంలో, ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ నేత గారి సమన్వయంతో నర్సంపేట పట్టణంలోని మార్కండేయ నగర్‌లో ప్రత్యేక సభ్యత్వ నమోదు క్యాంపేయిన్ నిర్వహించారు. కులబాంధవులను ఇంటింటికీ వెళ్లి ఆత్మీయంగా పలకరిస్తూ సభ్యత్వ నమోదు చేశారు. స్థానిక కులసభ్యులు సభ్యత నమోదు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలో పట్టణంలోని అన్ని వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తామని అధ్యక్షులు గాజుల సాంబయ్య నేత తెలిపారు. మరిన్ని సభ్యత్వ నమోదు దిశగా ప్రత్యేక కృషి చేస్తున్నామని ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ నేత వెల్లడించారు. సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించి సంఘాన్ని బలోపేతం చేస్తానని, యువతతో పాటు మహిళలు కూడా చురుకుగా పాల్గొనాలని అఖిల భారత పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాంపెల్లి లింగమూర్తి నేత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాసాని సుదర్శన్ నేత, బలభద్ర రవీందర్ నేత, పెండం భాస్కర్ నేత, ఆడెపు చంద్రశేఖర్ నేత, ఆడెపు రాజయ్య నేత, సమ్మయ్య నేత, బంక పరమేష్ నేత, తుమ్మ ఏకాంభ్రం నేత, జడల శ్రీను నేత, ఆడెపు రమేష్ నేత, మార్త రాజేందర్ నేత, గుల్లపెల్లి సుధాకర్ నేత, వెల్దండి మార్కండేయ నేత, వడిచర్ల సురేష్ నేత, బూర చెందర్ రావు నేత తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల మార్కెట్ యార్డ్ అభివృద్ధికి మరో అడుగు - రూ. 1.75 కోట్ల నిధులు మంజూరు




జడ్చర్ల ఆగస్టు 4 (నిజం చెపుతాం) ఎమ్మెల్యే హస్తక్షేపంతో మార్కెట్ అభివృద్ధికి కొత్త ఊపిరి వర్షాకాలంలో రైతులకు ఊరట గాల్వాలూమ్ షీట్ షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృషికి రైతుల నుండి కృతజ్ఞతలు జడ్చర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, గాల్వాలూమ్ షీట్ రూఫింగ్‌తో కూడిన కవర్డ్ షెడ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.75 కోట్ల నిధులను ఈరోజు మంజూరు చేసింది. ఈ నిధుల మంజూరుకు జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రత్యేక కృషి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నూతన కవర్ షెడ్ నిర్మాణం ద్వారా రైతులకు వర్షాలు, ఎండల సమయంలో కూడా మద్దతు ధరపై ధాన్యం అమ్మే అవకాశాలు మెరుగవుతాయని మార్కెట్ యార్డ్ సిబ్బంది తెలిపారు. మార్కెట్ యార్డ్ పరిధిలో వృద్ధి చెందుతున్న వ్యవసాయ లావాదేవీలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్మాణం కీలకంగా మారనుంది. ఈ సందర్భంగా ఏఎంసి చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్, కార్యవర్గం సభ్యులు,రైతులు, మార్కెట్ యార్డ్ ఉద్యోగులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సౌత్ ఇండియా కరాటే టోర్నమెంట్ లో..రామగుండం విద్యార్థుల ప్రతిభ




రామగుండం ఆగస్టు 4, (నిజం న్యూస్) ఆదివారం ఖమ్మం లోని, ఎంబీఎస్ గార్డెన్ లో సౌత్ ఇండియా డబ్ల్యూ ఎఫ్ ఎస్ కె ఓ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 ఈ టోర్నమెంట్ లో..1123 విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనగా..పెద్దపల్లి జిల్లా రామగుండం కి చెందిన,జపాన్ షిటోరియో కరాటే స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు కుమితి విభాగంలో బంగారు, వెండి,కాంస్య,పతకాలు సాధించారు. బ్లాక్ బెల్ట్ కలర్ బెల్ట్ కుమితి విభాగాలలో..ఎం.ముక్తిశ్రీ కీర్తి మహతి తనుశ్రీ,శ్రీ వర్షిని బంగారు పతకాలు సాధించగా,హేమలత మహాజిసాయి,కీర్తన, సిరాజ్,మోహిత్, మిథాలీ,కార్తీక, హర్షవర్ధన్,కాంస్య పథకాలు సాధించారు. సౌత్ ఇండియా కరాటే టోర్నమెంట్ లో..పతకాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను,కోచ్ కరాటే శ్రీనివాస్ ను జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్ జపాన్ షిటోరియో కరాటే స్కూల్ సెక్రెటరీ ఎం. రమేష్,జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ట్రెజరర్ శ్రీనివాస్ యాదవ్,సీనియర్ ఇన్స్ట్రక్టర్స్ ఎస్.శ్రీనివాస్,శ్రావణ్ కుమార్,పటేల్,నిదిష్ కుమార్,రోహిత్ కుమార్,సంజన, శుభశ్రీ,అభిజ్ఞ స్పందన క్లబ్ విరవిహార్ సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ గణేష్ రాజ్,చిరంజీవి ఆదిత్య,వంశీకృష్ణ, తల్లిదండ్రులు అభినందించారు.

# ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మార్వో




డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 04 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లో సోమవారం రోజున ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ మానుకోట జిల్లా ద్వితీయ మహాసభల కరపత్రాలను ఎమ్మార్వో కృష్ణవేణి ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ఐ శరత్ చంద్ర ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర నాయకులు మరిపెడ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ మూడు శ్రీ కుమార్ ఉపాధ్యక్షుడు బానోత్ ప్రవీణ్ మరియు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా నాయకులు బోడ శ్రీను, గూగులోతు రాజు , ఇస్లావత్ హేమ, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో మార్పులు రాలే బతుకులు మారలే గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం



తొర్రూరు ఆగస్టు 04(నిజం చెప్పుతాం) భారతీయ జనతా పార్టీ తోరూర్ అర్బన్ మండల శాఖ పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో అభియాన్ మహా సంపర్క్ యోజన ద్వారా జరుగుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ బి టిఆర్ఎస్ దొందు దొందే అవినీతికి కంచుకోట కాంగ్రెస్ అవినీతిపై కట్టినకోట టిఆర్ఎస్ కాంగ్రెస్ ది నేతల కుటుంబాల పాలన కల్వకుంట్లది కుటుంబ పాలన ఢిల్లీ నుండి సాగుతుంది కాంగ్రెస్ పాలన కెసిఆర్ దేమో ఫామ్ హౌస్ పాలన ఊరూరి గోస నెరవేరని భాస స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాసిన కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు అనుచరులకే ఇందిరమ్మ ఇల్లు నిరుద్యోగ భృతి ఇవ్వక జాబ్ నోటిఫికేషన్లు లేక యువత గోసలు కాంగ్రెస్ హామీలన్నీ దొంగ హామీలను అన్నారు యొక్క కార్యక్రమంలో పూసాల శ్రీమన్ కొలుపుల శంకర్ పల్లెకుమార్ అలసరి రవి బాబు నడిగడ్డ సందీప్ పప్పిశెట్టి సంతోష్ కుమార్ విజయ్ కుమార్ గడ్డల శేఖర్ జలగం రవి బొమ్మ రాతి రాజ్ కుమార్ శ్రీనివాస చారి శ్రీనివాస్ నూకల నవీన్ తూర్పాటి సాయి ముఖేష్ అల్లం బబ్లు శీలం శ్రీనాథ్ సతీష్ నరేష్ కుమ్మరి కుంట్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 8వ తారీఖున జరిగే సిపిఎం పార్టీ జిల్లా వర్క్ షాపును విజయవంతం చేయండి




హుజూర్ నగర్ ఆగస్టు 4 నిజం చెపుతాం న్యూస్ చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు ఆన్లైన్ సమావేశంలో పిలుపునిచ్చారు. సోమవారం హుజూర్నగర్ పార్టీ కార్యాలయంలో హుజూర్నగర్,రూరల్, గరిడేపల్లి,మేళ్లచెరువు, మఠంపల్లి, చింతలపాలెం మండలాల జిల్లా కమిటీ సభ్యుల,కార్యదర్శుల సమావేశం జిల్లా కమిటీ సభ్యులు షేక్ యాకూబ్ అధ్యక్షతన జరిగింది.ఈ విషయమై అనంతరం విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట రెడ్డి మాట్లాడుతూ పార్టీ అఖిలభారత మహాసభలలో తీసుకున్న క్షేత్రస్థాయి పోరాటాల రూపకల్పన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో నిర్ణయాలు తీసుకోబోతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ, ప్రజాసంఘాలు నిరంతరం పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఈ సమావేశంలో దుగ్గి బ్రహ్మం,వట్టెపు. సైదులు, హుజూర్నగర్,మఠంపల్లి మండల కార్యదర్శిలు పోసన బోయిన. హుస్సేన్,మాలోత్ బాలు నాయక్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం. శీను పాల్గొన్నారు.

# ఇంటి రేకులపై ఉన్న విద్యుత్,కేబుల్ వైర్లను వెంటనే తొలగించాలి

జన్నారం,ఆగస్టు 04,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొనకల్ గ్రామం సుందరయ్య నగర్ కాలనీ లో ఫైర్ స్టేషన్ వెనుక గల విద్యుత్ సర్వీస్ నెంబర్. 3513.. 5731.. 5044.. గలవాటికి విద్యుత్ కేబుల్ వైర్లు ఇండ్లపైనుంచి వేలాడుతు అపాయకరంగా ఉన్నాయి. విద్యుత్ శాఖ వారు వీటిని పరిశీలించి కేబుల్ వైర్లు మార్చగలరని విద్యుత్ అధికారులకు ఇంతకుముందు అనేక వినతి పత్రాలు ఇచ్చి ఉన్నారు. ఇంటి రేకులపై ఉన్న విద్యుత్ కేబుల్ వైర్లను వెంటనే తొలగించి,రోడ్ సైడ్ కు వైర్లు బిగించాలని సోమవారం రోజున సిపిఎం మండల కమిటీ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ కాలనీ ప్రజలతో విద్యుత్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి విద్యుత్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. సిపిఎం మండల కార్యదర్శి కనికారపు అశోక్ మాట్లాడుతూ ఈ విద్యుత్ కేబుల్ వైర్లు ఇండ్లపై ఉన్న ఇనుప రేకులకు తగిలి కరెంట్ షాక్ లకు గురవుతున్నారని దీనిని వెంటనే తొలగించి రోడ్డు సైడ్ కు విద్యుత్ కేబుల్ వైర్లు అమర్చాలని జన్నారం మండల విద్యుత్ శాఖ ఏ.ఈ కి వినతి పత్రం అందజేశారు. విద్యుత్ శాఖ ఏ.ఈ మాట్లాడుతూ ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకటి కారు బుచ్చయ్య, సిపిఎం సీనియర్ నాయకులు, దాసర్ల రాజన్న,మండల కమిటీ నాయకులు,మగ్గిడి జయ,వ్యవసాయ కార్మిక సంఘం



మండల కార్యదర్శి మిర్యాల విజయ,జంగా తిరుపతి,శనిగారపు వెంకటేష్, శారద,ఒడిపెల్లి యశోద, బొమ్మిడి సత్తవ్వ,జంగా వెంకవ్వ,సుంకరి మల్లేశ్వరి, బొమ్మిడి లక్ష్మి,జాడి లక్ష్మి, వేముల కుమార్,గంగపుష్పల,పాట్ కుట్ మంజుల,శిరీష,జంగ లావణ్య, మమత,అనిత మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని చలో ఆదిలాబాద్

**- జెండా ఊపి ప్రారంభించిన మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 04 (నిజం చెపుతాం)వికలాంగుల సమస్య పరిష్కరించాలని ఈ రోజు ఆదిలాబాద్ లో కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా మొత్తంలో నిర్వహించే దీక్షకు బోథ్ నుండి వికలాంగుల హక్కుల పోరాట సమితి సంఘం సభ్యులు వెళ్లారు వీరికి మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు అనంతరం వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ మాట్లాడుతూ వికలాంగులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని తెలిపారు4000 పెన్షన్ 6000 కి చేయాలని మరియు వికలాంగులకు పూర్తిస్థాయిలో ఉచిత బస్సు పాస్ పంపిణీ చేయాలని అలాగే ఇతరులకు ఇచ్చే పింఛన్ 2000 నుండి 4 వేలకు చేయాలని తెలిపారు అంతేకాకుండా వికలాంగులకు వ్యాపార నిమిత్తం సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని, వికలాంగులకు ట్రై సైకిల్లు పంపిణీ



చేయాలని కోరారు ప్రభుత్వం వెంటనే వికలాంగులకు తగిన న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు మోతే రాజేశ్వర్, కార్యదర్శి భోగ శంకర్ ఉపాధ్యక్షులు రమేష్ మరియు సంఘ సభ్యులు ఆసిఫ్ మాల్వే రామచందర్ మరియు మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ పాల్గొన్నారు

# గల్లీ నుండి ఢిల్లీ కీ మా వాఘాపూర్ గ్రామం పేరు..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 04 (నిజం చెపుతాం)ఆదివాసీ ఉపాధ్యాయుడికీ అరుదైన అవకాశంఇంద్రవెల్లి మండలం గౌరాపూర్ యుపిఎస్ పాఠశాలలో సాంఘిక శాస్రం భోదించే ఉపాధ్యాయుడు తొడసం. కైలాష్ గారిని సన్మానించిన వాఘాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలుఈ సందర్భం గ్రామ పెద్దలు అందరూ మాట్లాడుతూ చిన్న నాటి నుండి కష్టపడే మనస్తత్వం తొడసం.కైలాష్ ఉపాధ్యాయుడి గారిదని కడు పేదరికం నుండి అంచనంచలుగా ఎదుగుతూ పట్టుదలతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మనకి భాత్ కార్యక్రమంలో మన వాఘాపూర్ గ్రామం పేరు ఉచ్చకరించేలా చేయడం గ్రామస్తులుగా గర్వాంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భం గా15వ ఆగస్టు స్వతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి ద్రౌపది మూర్మ్ ఇచ్చే విందు కార్యక్రమంలో రావాల్సింది గాతొడసం. కైలాష్ కుటుంబ సభ్యులకు తపాల శాఖ ఉద్యోగులు వచ్చి వారి ఆహ్వానం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గ్రామ పెద్ద చిలకూరి.సురేందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు



ముస్కు. గోవర్ధన్ రెడ్డి నక్కల. పోతారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్బూపెల్లి. శ్రీధర్ సీనియర్ నాయకులు గడ్డం. వీలాష్ రెడ్డి సార్పెట్టి.మురళీ ధర్ అన్నసరపు. మల్లేష్ యాదవ్ ముస్కు. రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు 9 న ఆదివాసి దినోత్సవం జయప్రదం చేయండి

ఇచ్చోడ ఆగస్టు 04,(నిజం చెపుతాం ) ఇచ్చోడ మండల కేంద్రంలోని కుంరం భీమ్ కాంప్లెక్స్ లో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 09,న ప్రపంచ ఆదివాసి దినోత్సవం ను విజయవంతం చేయాలని సోమవారం తుడందెబ్బ డివిజన్ ప్రెసిడెంట్ మాత్రం మహేందర్ మాట్లాడుతూ మండలం లో ప్రతి ఆదివాసి గ్రామంలో ఉదయం 9. గం. లకు గ్రామంలో పటేల్ ఆధ్వర్యంలో ఆదివాసులు అదిక సంఖ్యలో పాల్గొని ఆదివాసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేసి తిరిగి ఇచ్చోడ మండల కేంద్రంలో భారి ర్యాలి,బహిరంగ సభ నిర్వచించడం జరుగుతుంది. అదేవిధంగా రాయ్ సెంటర్ లోని పటేల్, దేవరి, మహాజన్, ప్రజలు, ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు, సంఘాల అధ్యక్షులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరడం జరుగుతుంది.కార్యక్రమములో రాయ్ సెంటర్ సర్మేడి మెస్రం శంభు, తుడుం దెబ్బ డివిజన్




ప్రెసిడెంట్ ఆత్రం మహేందర్, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నాగేష్, రాయ్ సెంటర్ పటేల్ మడవి భీమ్ రావు, మెస్రం దేవ్ రావు, సంగేపు రమేష్, రఘు గూడ పటేల్ అడ భీంరావ్ తదితరులున్నారు.

# దివ్యాంగులకు 6 వేల పెన్షన్ ఇవ్వాలని మందకృష్ణ మాదిగ

అదిలాబాద్ ఆగస్ట్ 04,(నిజం చెబుతాం న్యూస్)వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల

అదిలాబాద్ జిల్లా సన్నాహక సభ ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే చేయూత ఆసరా పెన్షన్లను చూద్దామని పెంచుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటన చేశారు అధికారంలోకి వచ్చి,18 నెలలు గడిచిన కూడా హామీని నెరవేర్చడం లేదని ఆయన ప్రశ్నించారు,వికలాంగుల పెన్షన్లు రూ 6000 కు పెంచాలని మరియు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు మరియు ఇతర చేయుత పెన్షన్ దారుల పెన్షన్ లన్ని ₹4,000 పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాద్ లో జరగబోయే మహాగర్జన విజయవంతనికై అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ ఫంక్షన్ హాల్ లో వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల సన్నాహక మహాసభను నిర్వహించడం జరిగింది. ఈ సభకు విహ్ పీ స్ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి ప్రేమ్ రాజ్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదగ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చేయూత పెన్షన్ దారులను ఉద్దేశించి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రసంగించారు .పెన్షన్ల పెంపు




గురించి అధికార పార్టీకి చిత్తశుద్ధి లేదని, ప్రతిపక్షాలకు పట్టింపు లేదని విమర్శించారు. పోరాటం తప్ప మరో మార్గం లేదని తెలియజేశారు. కావున ఆగస్టు 13న పెన్షన్ల పెంపు కోసం జరుగుతున్న మహా గర్జనకు పెద్ద ఎత్తున హైదరాబాద్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, విహెచ్పిఎస్ సీనియర్ మహబూబ్, కనక కిషన్, షేక్ మైబూబ్ నివర్తి, నాందేవ్, సంతోష్, సురేఖ, దుర్వ , హరూమాన్ బి, షేక్ మైనుద్దీన్, అనసూయ అప్పటిదాకా ఎమ్మార్పీఎస్, ఆసర చేయూత పెన్షన్ దారుల కమిటీలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# తెలంగాణ నేతకాని మహర్ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా - దుర్గం వినోద్ కుమార్ నియామకం!!

జన్నారం, ఆగస్టు 04,(నిజం చెపుతాం న్యూస్) నిన్న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ వేదికగా తెలంగాణ నేతకాని మహర్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత ఆధ్వర్యంలో నిర్వహించిన నేతకాని విద్యార్థుల రాష్ట్రస్థాయి సమావేశంలో జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన దుర్గం వినోద్ కుమార్ తెలంగాణ నేతకాని మహర్ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నేతకాని సమాజ అభివృద్ధి కోసం విద్యార్థుల శ్రేయస్సు కోసం ఒక క్రమశిక్షణ కలిగిన విద్యార్థి సంఘంలో పని చేస్తూ గతంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా తనకు అందించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి నేడు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందని ఈసందర్భంగా సమాజంపట్ల తన బాధ్యత మరింత పెరిగిందని వినోద్ కుమార్ పాత్రికేయులకు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్



నేతకు కృతజ్ఞతలు తెలిపారు అలాగే తనకు నియామక పత్రం అందించిన పెద్దలకు సహకరించిన విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ నేతకాని మహర్ విద్యార్థి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో మీనాక్షి నటరాజన్ పాదయాత్ర, ఎన్నికల్లో ఇచ్చిన డిక్లరేషన్లను గోదావరిలో కలిపిన యాత్ర!!

**- దీని వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదు  బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్**

జన్నారం,ఆగస్టు 04,(నిజం చెపుతాం న్యూస్) ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుల నాయకత్వంలో నిర్వహించిన పాదయాత్రపై బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిన్న ఖానాపూర్ లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన “జన హిత యాత్ర” అనే కంటే, ఇచ్చిన డిక్లరేషన్లు గోదావరిలో కలిపే యాత్ర, కాంగ్రెస్ పార్టీ అంతర్గత విభేదాలను మసకబార్చేందుకు చేస్తున్న “పార్టీ పోరు యాత్ర” అని ఎద్దేవా చేశారు. మీనాక్షి నటరాజన్ కి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో ప్రజాపాలన పేరిట సాగుతున్న నిర్బంద పాలనపై డిల్లీ పెద్దలకు కాకుండా ప్రజలకు నిజానిజాలు చెప్పాలని ప్రజల్లో ఎలాంటి స్పందన లేకుండా, కేవలం పార్టీ నాయకుల హడావుడికే పరిమితమైన యాత్ర అని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీల్లో ఇప్పటివరకు ఒక్క హామీ కూడా కార్యరూపం దాల్చలేదని అభయ హస్తం మేనిఫెస్టో విడుదల సందర్భంగా మల్లికార్జున ఖర్గేతో తెలంగాణ ప్రజలకు 6 గ్యారంటీల ప్రకటించారని అందులో మహిళలకు ఇస్తామన్న తులం బంగారం, 4000 పెంచుతామన్న ఆసరా పెన్షన్, మహిళలకు ఇస్తామన్న 2500.కౌలు రైతులకు రైతు భరోసా, ఉపాధి కూలీలకు 12,000,ఆటో డ్రైవర్లకు 12,000 రూపాయలు ఇలా ఇచ్చిన అనేక హామీలు అమలు చేయలేక ఇప్పుడు పాదయాత్రల పేరిట ప్రజల దృష్టిని మళ్లించాలనే కుట్ర జరుగుతోందని,గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ, ప్రియాంక



గాంధీ, ఖర్గే, సిద్ధరామయ్య లాంటి నేతలతో డిక్లరేషన్ల పేరిట ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం, ఇప్పుడు మరోసారి అదే పద్ధతిని అనుసరిస్తుందని విమర్శించారు,ప్రజా సమస్యలపై స్పందించకుండా, పార్టీలో అసంతృప్తులను సమీక్షించడానికే ఈ యాత్ర అని ఎద్దేవా చేశారు.నిజంగా కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే, గడిచిన 18నెలల్లో కేవలం బీఆర్ఎస్ పార్టీనీ విమర్శిస్తు పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మిగిలిన మూడేండ్లలో ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఇప్పటివరకు ఎంతమేర నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించారో చెప్పాలని తూతూమంత్రంగా సాగినా యాత్రపై నియోజకవర్గ ప్రజలే కాకుండా రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ తీరుని గ్రహిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజలు ఈ డ్రామాలపై అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చోరికి గురైన 70 సెల్ ఫోన్లను తిరిగి అప్పగించిన నిర్మల్ పోలీసులు

**- మొబైల్ ఫోన్ పోయిన, చోరికి గురైనా %ఙఖఖ.ఎవఅతీ.స్త్రశీజ.అఅ% లో రిజిస్టర్ చేసుకోవాలి. జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 70 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 04(నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఆదేశనుసారంగా, నిర్మల్ పోలీసులు మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సి ఈ ఎల్ ఆర్ పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి నెల రోజుల్లో 70 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. సెల్ ఫోన్ పోయిన, చోరికి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఎల్ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోగొట్టుకున్న, చోరి గురైన 70 మొబైల్ ఫోన్లు (సుమారుగా ఎనిమిది లక్షల నలభై వేల విలువ గల ఫోన్లను)స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.ఎస్పీ గారు మొబైల్ వినియోగదారులను అప్రమత్తంగా ఉండాలన్నారు. పోయిన




సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సి ఈ ఎల్ ఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సి ఈ ఎల్ ఆర్ వెబ్సైట్లో వినియోగదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో వారి వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1566 ఫోన్లు (సుమారుగా కోటి ఎనభై ఎనిమిది లక్షల రూపాయలు విలువ గల ఫోన్లను) రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సి ఈ ఎల్ ఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు.ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# తల్లిపాల వారోత్సవాలు

గూడూరు ప్రతినిధి ఆగస్టు 04 నిజం చెబుతాం గూడూరు మండలం బొడ్డుగొండ లో గ్రామపంచాయతీ తల్లిపాల వారోత్సవాలు సెక్టార్ సూపర్వైజర్ విజయ కుమారి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు మరియు డాక్టర్ ప్రశాంత్ తల్లిపాల విశిష్టత గురించి అలాగే పాలు ఇవ్వడం వలన తల్లికి బిడ్డకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు మరియు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీలత మరియు ఆశ వర్కర్లు మరియు బొడ్డుగొండ జిపి దుర్గ భవాని రమణమ్మ సుశీల కొల్లాపురం జిపి రాధా పూలమ్మ ఎర్రకుంట తండ జిపి మంగ, రోజా జగన్ నాయకులగూడెం జీపీ భారతీ సరోజ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు బొడ్డుగొండ గ్రామపంచాయతీ కార్యదర్శి శేఖర్ మరియు అగ్రికల్చర్ ఏఈఓ మనోజ్ మరియు బొడ్డుగొండ గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గర్భిణీలు బాలింతాలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా 6 నిండిన పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది





# ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- అంబేద్కర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**



రాజన్న సిరిసిల్ల,ఆగస్టు 04,(నిజం చెపుతాం)జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అర్బన్ పీ హెచ్ సీ లో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని, అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతుల పై అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై ఆసుపత్రికి వచ్చే వారికి వివరించాలని తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో అలుపెరుగని సంఘం పిఆర్టీయూ

**- పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 04 నిజం న్యూస్ పిఆర్టీయూలో సభ్యత్వమే ఒక మవరం అని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో అలుపెరుగని కృషి చేస్తున్న సంఘం అని పిఆర్టీయూ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి అన్నారు.పిఆర్టీయూ సభ్యత్వ నమోదు పక్షోత్సవాలలో భాగంగా మరిపెడ, గుండెపుడి తానంచర్ల,బరహాన్ పురం తాళ్ళఊకల్,గిరిపురం,బావోజిగూడెం,రాంపురం పాఠశాలలో సభ్యత్వ నమోదులో భాగంగా ఆయన మాట్లాడుతూ పిఆర్టీయూ సంఘం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయ బదులు పదోన్నతుల విషయంలో చేసిన సంఘం పిఆర్టీయూ సంఘం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్,



రాష్ట్ర బాధ్యులు దోమల లింగయ్య, బాయగాని రాంమోహన్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గండి కరుణాకర్,సరోజ,గుర్రం వెంకన్న,సంఘ బాధ్యులు పొడిశెట్టి యాదగిరి,శ్రీను,క్రిష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ వల్ల మా వ్యాపార ఉపాధికి చాలా ఇబ్బందులు

**- మా బ్రతుకులు రోడ్డున పడేయవద్దు**
**- ప్రజావాణిలో జిల్లా అధికారులకు బాధితుల మొర**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 04(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని నల్లగొండ చౌరస్తా నుండి హైదరాబాద్ చౌరస్తా వరకు 60 ఫీట్ల రోడ్డు విస్తరణ పేరుతో తమ బ్రతుకులను రోడ్డున పడేయవద్దని ఇదిరానగర్,వంజరివాడ,ఎల్బీనగర్,పోచమ్మవాడ,న్యూ రాంనగర్,బాహర్ పేట నివాసులైన వంద కుటుంబాల బాధితులు సోమవారం జిల్లా కలెక్టర్ కి మొర పెట్టుకున్నారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ఈ మేరకు అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ...రోడ్డు విస్తరణను మేమూ స్వాగతిస్తామని కాని 60 ఫీట్ల మేరకు విస్తరిస్తే వంద కుటుంబాలకు పైగా రోడ్డున పడతాయని విన్నవించారు.అనాదిగా అక్కడే నివాసముంటున్న మాకు 60 ఫీట్ల విస్తరణ మరణ శాసనమన్నారు. మున్సిపల్ అధికారులు మార్కింగ్ చేసిన దగ్గర నుండి బాధిత నిరుపేదలైన వృద్ధులు,మహిళలు,విద్యార్థులు, దినసరి కూలీలు బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని,మానసిక వేదనతో కొంతమంది ఆస్పత్రుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇక్కడ 15 ఫీట్ల రోడ్డు ఉందని దానిని 33 ఫీట్ల వరకు విస్తరిస్తే నష్టం అతి స్వల్పంగా ఉంటుందని,వాహానాల రాకపోకలకు చాలా సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. పాలకులు, అధికారులు తమ ఆవేదనను అర్థం చేసుకుని తమకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నివాస బాధితులు దర్గాయి. జహంగీర్ కుమార్,గాయపాక పృధ్వీరాజ్, బెండ కిరణ్,బెండ ఆంజనేయులు,ఆంథోనిరాజ్,క్రిష్ణాచారి, పొన్న వినోద్,లక్ష్మమ్మ , లావణ్య,రజిత,ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

**-బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్.**



బయ్యారం:ఆగస్టు.04.(నిజం చెపుతాం)కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత పదకొండేళ్లుగా ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.అవినీతి రహిత సువరిపాలనే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని,ఆయన నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో గణనీయమైన ప్రగతి చాటుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు అధిక నిధులు మంజూరు చేసిన ఘనత కూడా నరేంద్ర మోడీదన్నారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కాని ఆరు గ్యారెంటీలు,420 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు.గ్రామీణ ప్రాంతంలోని సీసీ రోడ్లు,మురుగు కాలువల నిర్మాణం,ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు, పల్లెప్రకృతి వనం,వైకుంతదామం తదితర అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగాయని గుర్తుచేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం

ఆలేరు ఆగస్టు 4 (నిజం చెపుతాం) ప్రపంచ తల్లి పాల వారోత్సవం సందర్భంగా ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ ఆలేరు ఆధ్వర్యంలో ఆలేరు సి.హెచ్.సి కేంద్రంలో గర్భిణులు మరియు బాలింతల సందర్శన నిర్వహించబడింది.ఈ సందర్శనలో భాగంగా తల్లి పాల ప్రాముఖ్యత,కొలెస్ట్రం ఫీడింగ్ (జననం వెంటనే ఇచ్చే మొదటి పాలు),కేవలం ఆరు నెలల వరకు తల్లి పాలు ఇవ్వాల్సిన అవసరం,అలాగే రెండేళ్ల వరకు తల్లి పాలను కొనసాగించాల్సిన అంశాలపై తల్లులకు అవగాహన కల్పించబడింది.ఈ కార్యక్రమంలో సి.డి.పీ.ఓ స్వరాజ్యం రేఖల,సూపర్వైజర్లు ఉమారాణి,ఆండాలు,జంగమ్మ, రమణకుమారి,జ్యోతి మరియు నజీమునిస పాల్గొని తల్లులకు వివరాలు అందజేశారు.



# యువత స్వయం ఉపాధి వైపు ప్రయాణించడం అభినందనీయం

**- హైదరాబాద్ వరహాలు అడ్వాన్స్డ్ స్టూడియో ఏర్పాటు**
**- ఏ.ఎస్.పి శేషాద్రిని రెడ్డి**

వేములవాడ,ఆగస్టు 04,(నిజం చెపుతాం)ఒకటవ తరగతి నుండి బీటెక్ వరకు కలిసి చదువుకున్న నలుగురు యువకులు స్వయం ఉపాధి వెతుక్కుంటూ తమ భవిష్యత్తు కోసం సోమవారం అడుగులు వేశారు. బీటెక్ పూర్తి చేసుకొని ఉద్యోగ అవకాశాల కోసం కొంతకాలం ఎదురు చూశారు. ఉద్యోగాలు అందకపోవడంతో స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్ లో మ్యాడ్ ఫోటోగ్రఫీ "ఇట్స్ ఎ న్యూ బిగినింగ్ స్టూడియో " ను ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి శేషాద్రిని రెడ్డి స్టూడియో ను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపు మొగ్గుచూపడం అభినందనీయం అన్నారు. హైదరాబాద్ లాంటి పట్టణాల్లో ఉండే అడ్వాన్స్ ఫోటోగ్రఫీ పరికరాలతో వేములవాడలో ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. అలాగే ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉన్న పాడ్కాస్ట్, ఇంటర్వ్యూస్, కూడా ఈ స్టూడియో లో నిర్వహించేందుకు వీలు కల్పించడం వల్ల సృజనాత్మకత ఉన్న యువతకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పట్టణ ప్రజలకు ఎక్కడికో వెళ్లకుండా వేములవాడ పట్టణంలోనే అన్ని హంగులతో స్టూడియో అందుబాటులోకి తీసుకు వచ్చారని నిర్వాహకులను ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, క్లాస్ మేట్స్ అయిన ఇఖ్రార్ పాషా, అరవింద్, నితిన్, సునీల్ తోపాటు తాహేర్ పాషా, నగుబోతు రవి, కుమ్మరి శంకర్, నారాయణ రెడ్డి, ఆనంద రెడ్డి, జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా తదితరులు ఉన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ





యాదగిరిగుట్ట,ఆగస్టు4(నిజంచెపుతాం) యాదగిరిగుట్టలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆలేరు,ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు.ఆలేరు నియోజకవర్గ పరిధిలోని 8 మండలాలకు చెందిన 400 మంది బాధితులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఆయన సోమవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వివిధ అనారోగ్య కారణంగా ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య, కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, యాదగిరిగుట్ట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మంగ సత్యనారాయణ, గుండ్లపల్లి భరత్ గౌడ్,ఎరుకల హేమేందర్,యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఆర్సి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**- జిల్లా కన్వీనర్ వీపూరి పరంకుశం**

నకిరేకల్ ఆగస్టు 4( నిజం చెపుతాం ) జాతీయ మానవ హక్కుల మండలి ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో ఎన్జీ కొత్తపల్లి గ్రామము మండలం శాలిగౌరారం జిల్లా నల్లగొండ గ్రామ నివాసి అయిన నిరుపేద కుటుంబానికి చెందిన రాపోలు యాదమ్మ అకాల మరణం చెందినందున ఆమె దశదిన కర్మలకు ఖర్చుకు జాతీయ మానవ హక్కుల మండలి ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ వీ పూరి పరాంకుశం కాబోయే ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు సిరిపంగి రఘు సిరిపంగి పరమేశ బొల్లెపల్లి సైదులు గూడపూరి దావీదు నార్కట్పల్లి పరమేశ కమిటీగా ఆమె కూతురుని వెంటబెట్టుకొని గ్రామములో ఆర్థిక సాయం చెయ్యమని అడగడం జరిగింది దానికి గ్రామ ప్రజలు స్పందించి ఎన్ హెచ్ ఆర్ సభ్యులు మరియు గ్రామస్తులు సుమారు 20వేల రూపాయలు 1 కింటా బియ్యము దాతలు సాయం చేయడం జరిగినది మరియు యాదమ్మ అన్నదమ్ములు కూడా ఆర్థిక సాయం అందజేయడం జరిగినది 20వేల రూపాయలు మరియు కింటబియ్యము ఆమె కూతురైన వేముల సుజాతకు ఎన్ హెచ్ ఆర్ సి గ్రామ సభ్యులు గ్రామస్తుల ఆధ్వర్యంలో అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో వీ పూరి పరాంకుశం సిరిపం గి పర మేశా బొల్లెపల్లి సైదులు %+% దావీదు నోముల చంద్రు నార్పట్పల్లి పరమేశ ఒగోటి బాలకృష్ణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఆపరేషన్ ముస్కాన్ యాదగిరిగుట్ట మండలం కో ఆర్డినేటర్ ను అభినంధించిన సీపీ సుధీర్ బాబు

**-ఆపరేషన్ ముస్కాన్ లో 87 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించినందుకు ప్రశంసా పత్రం అందచేత**



యాదగిరిగుట్ట,ఆగష్టు4(నిజంచెపుతాం)ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా యాదగిరిగుట్ట మండలంలో విధులు నిర్వహిస్తున్న స్కోప్ స్వచ్ఛంద సంస్థ మండల కో ఆర్డినేటర్ కౌడె అశ్విని ని,రాచకొండ సీపీ సుదీర్ బాబు అభినందలను తెలిపారు.యాదగిరిగుట్ట మండలంలో 87 మంది బాల కార్మికులను రక్షించి,విముక్తి కల్పించినందుకు అశ్విని,కి ప్రశంసా పత్రాన్ని కూడా అందచేశారు..బాల కార్మికులు లేని సమాజాన్ని నిర్మించ డానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ సీపీ తెలిపారు..సీపీ చేతుల మీదుగా అభినందనలు పొందడం చాలా సంతోషం మని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కై మరింత కృషి చేస్తానని అశ్విని తెలియజేసారు.

# జిల్లా అదనపు కలెక్టర్‌గా కిమ్యా నాయక్




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 04 (నిజం చెపుతాం) అదనపు కలెక్టర్ రెవెన్యూ విధులు నిర్వహిస్తున్న జి. వెంకటేశ్వర్లు ఫ్యూచర్ సిటీ కి బదిలీ అయినందున వారి స్థానంలో కొత్తగా వచ్చిన ఎన్.కీమ్య నాయక్ సోమవారం వనపర్తి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు.కొత్తగా వచ్చిన అదనపు కలెక్టర్ కు పరిపాలన అధికారి భాను ప్రకాష్ పుష్ప గుచ్చం తో స్వాగతం పలికారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించండి

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్య నాయక్**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 04 (నిజం చెపుతాం)ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్య నాయక్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదు దారులకు తగిన సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.నేడు ప్రజావాణికి మొత్తం 53 ఫిర్యాదులు వచ్చాయి. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య ఇప్పటివరకు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు, మంత్రి నుండి వచ్చిన దరఖాస్తులు, కలెక్టర్ కార్యాలయాని వచ్చిన దరఖాస్తుల పెండింగ్ వివరాలను వివరించారు. వచ్చే వారం లోగా దరఖాస్తులు అన్ని పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ల వివాహాలకు సహకరించిన ప్రతి ఒక్కరు శిక్షఅర్హులు




**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 04 (నిజం చెపుతాం)సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని గౌతమ్ మోడల్ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉన్న పిల్లల అంగీకారంతోనే వివాహాలు జరిగిన అవి చట్టపరంగా చెల్లవు అని తెలియజేశారు.మైనర్ల వివాహాలకు సహకరించిన ప్రతి ఒక్కరు కూడా శిక్షఅర్హులు అవుతారని తెలియజేశారు. అదేవిధంగా గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ ల గురించి తెలియజేస్తూ అలాంటి సంఘటనలు జరిగినప్పుడు సమయస్ఫూర్తితో ఏ విధంగా బయటపడాలో తెలియజేశారు. అదేవిధంగా పిల్లలు కాలక్షేపం గురించి మొబైల్ ఫోన్స్ చూడకుండా పుస్తక పఠనం చెయ్యాలని సూచించారు పుస్తకాలను చదవడం వలన కలిగే లాభాలను గురించి వివరించారు. మరియు మోటార్ వెహికల్ యాక్ట్, పోక్సో యాక్ట్, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు.కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి లల్లీ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, పాల్గొన్నారు.అదేవిధంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి.రజని ఆదేశాల మేరకు చిట్యాల లోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో మరియు బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న లీగల్ సర్వీసెస్ క్లినిక్ ను మరియు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ లను ప్యానల్ లాయర్ పి తిరుపతయ్య మరియు పారా లీగల్ వాలంటీర్లు అహ్మద్ మరియు శాంతమ్మ సందర్శించి వాటి పనితీరును పరిశీలించి అందులో ఉన్న సభ్యులకు సూచనలను సలహాలను ఇచ్చారు.

# పైరవీలు లేకుండా పోలీసు సేవల్ని వినియోగించుకోవచ్చు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 04 (నిజం చెపుతాం)సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ.రావుల గిరిధర్ ఐపీఎస్.ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్సైలకు మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. తెలియజేశారు.ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు. ప్రజావాణిలో మొత్తం 14 ఫిర్యాదులు 11, భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు1,భార్యభర్తల ఫిర్యాదులు03, పరస్పర గొడవకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# డాక్టరేట్ పట్టా పొందిన తలారి కురుమూర్తి



**- తలారి కురుమూర్తిని సన్మానించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 04 (నిజం చెపుతాం)వందేళ్ళ చరిత్ర గల ఉస్మానియా యూనివర్సిటీ నుండి భౌతిక శాస్త్రం లో ఆచార్య ఎం డి షరీఫుద్దీన్ పర్యవేక్షణలో పరిశోధన చేసి డాక్టరేట్ (పీహెచ్డీ) పట్టా పొందిన సందర్భంగా డాక్టర్ తలారి కురుమూర్తి ని, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి శాలువా తో సన్మానించి అభినందిచడం జరిగింది.

# అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్,జులై 04 (నిజం న్యూస్) ఆంధ్రప్రదేశ్, మరియు తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గొర్రెల చిన్న బాబు తండ్రి : వెంకటేశ్వర్లు, 32 వయసు ఎస్సీ మాల, ఎస్సీపేట గ్రామం, గోకవరం మండలం, రాజమహేంద్రవరం జిల్లా అనే అంతర్ రాష్ట్ర దొంగని అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు మహబూబాబాద్ టౌన్ (ఎస్ హెచ్ ఓ ) తెలియపరిచినారు, ఈరోజు అనగా సోమవారం ఉదయం 8 గంటల సమయంలో ఎస్ఐ శివా మరియు తన సిబ్బందితో నర్సంపేట బైపాస్ లో వెహికల్ చెకింగ్ చేస్తుండగా హొండా షైన్ వాహనంపై ఒక వ్యక్తి అనుమాదాస్పదంగా పోలీసు వారిని చూసి పారిపోతుండగా అనుమానం వచ్చి పోలీసు వాళ్ళు ఆ వ్యక్తిని పట్టుకుని విచారించగా గతంలో అతడు చేసిన 06- దొంగతనాలను ఒప్పుకోనగా దొంగలించిన వస్తువులను స్వాధీనపరచుకుని, గౌరవ కోర్టు కు అప్పగినచనైనదని తెలియపరచినారు.

స్వాధీనపరచుకున్న సొత్తు వివరాలు:

1) ఈ సంవత్సరం మే నెల 31 న డోర్నకల్ లో దొంగిలి%శీ%చిన హొండా షైన్ ద్విచక్ర వాహనం.

2) మహబూబాబాద్, రామచంద్రాపురం లో బంగారం అందాల 4.5 గ్రాములు, వెండి 8 గ్రాములు

3) మహబూబాబాద్, ఆర్టీసీ కాలనీ దొంగిలిచినవని మొత్తం సుమారు 40 తులాలుగా ఉన్నాయి.

మొత్తం విలువ:-100,000/- మరియు వాటితోపాటు నర్సంపేట మరియు కోదాడలో చేసిన రెండు నెలలు కూడా ఒప్పుకోవడం జరిగింది.

# బిఆర్ఎస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలి

**- గడిచిన 10 ఏళ్ల కాలంలో ఫిరాయింపులను ప్రోత్సహించిన బిఆర్ఎస్ పాలకులు ఇప్పుడు ప్రగల్బాలు పలుకుతున్నారు**

**- బిఆర్ఎస్ చేసింది సంసారం అన్నట్టు కాంగ్రెస్ చేసేది వ్యభిచారమన్నట్టు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు**

**- మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉబ్బ పెల్లి శ్రావణ్ కుమార్**




మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్ జులై,04(నిజం చెప్తం న్యూస్) సోమవారం రోజున పార్టీ సమావేశంలో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు నాలుగు రోజుల క్రితం పార్టీ మారిన ఎమ్మెల్యేల మీద అనుచిత వ్యాఖ్యలు చేయటం చాలా సిగ్గుచేటు అన్నారు పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ఎంతోమంది ఎమ్మెల్యేలను ఎంపీలను ఎమ్మెల్సీలను తమ పార్టీలో చేర్చుకుంది ఇప్పుడు సిగ్గు శరం ఉంటే రాజీనామా చేయమని పార్టీ మారిన ఎమ్మెల్యేలను అసభ్యకరంగా వ్యాఖ్యానిస్తున్నారు గత ఎన్నికలలో 2014లో కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ లోకి ఏడుగురు ఎమ్మెల్యేలను చేర్చుకున్నారు 2018లో 12 మందిని ఎమ్మెల్యేలను చేర్చుకున్నారు ఇతర పార్టీల నుండి చాలామంది ఎమ్మెల్యేలను చేర్చుకున్నారు ప్రజలు వారి ఉద్యోగాలు పీకేసినందుకు వంట పట్టలేక నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు భారీగా ఫిరాయింపులను ప్రోత్సహించి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్షం కూడా లేకుండా చేసి బంగారు తెలంగాణ చేస్తానని అప్పుల తెలంగాణ మార్చిన బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు పదేళ్ల కాలంలో గుర్తురాని బీసీలు ఎస్సీలు , ఎస్టీలు మైనార్టీల గురించి ఇప్పుడు మాట్లాడుతున్నారు ఇప్పుడు ప్రశ్నిస్తున్న రవీందర్ రావు పదేళ్ల పాలనలో ఎమ్మెల్యేలను చేర్చుకోవడం చట్ట విరుద్ధమని ఎందుకు మాట్లాడలేదు మీడియా ముందుకు వచ్చి ఏదో ఒకటి మాట్లాడితే దొర దృష్టిలో నేనుంటానని అనుకోని పార్టీ మారిన ఎమ్మెల్యేల మీద అసభ్యకరమైన భాషను వాక్యానించడం చాలా సిగ్గుచేటు కాంగ్రెస్ ప్రభుత్వం మీద బిఆర్ఎస్ నాయకులు ఎన్ని ఆరోపణలు చేసినా తిరిగి వారికే చేదుగా మారిపోతుంది అభివృద్ధి పేరు చెప్పుకొని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంచి పేదలకు ఇచ్చిన హామీలను పెక్కున తన్ని మీ ఖజానాలను నింపుకొని అప్పుల తెలంగాణ గా మార్చింది బిఆర్ఎస్ పార్టీ కాబట్టి కాంగ్రెస్ పార్టీ దోచుకునే ప్రభుత్వం కాదు దాని ఇచ్చే ప్రభుత్వం రైతులను రాజులుగా చేసే దిశగా వెళ్తుంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఆలోచిస్తుంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పిస్తుంది ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకు లతీరు మారకపోతే ప్రజలు మరొకసారి బుద్ధి చెప్తారు జాగ్రత్త. ఈ సమావేశంలో జిల్లా యువజన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్పీజీ వినియోగదారులకు రూ.10 లక్షల బీమా

జడ్చర్ల ఆగస్టు4, (నిజం చెపుతాం) ఎల్పీజీ కంపెనీలు వారి వినియోగదా రులకు రూ.10 లక్షల వరకు బీమాను వర్తింపజేస్తున్నాయి. ప్రమాద తీవ్రతను అనుసరించి రూ.50 వేల నుంచి రూ.10 లక్షల వరకు చెల్లిస్తాయి. ఈ బీమా వర్తిం చాలంటే ప్రతి రెండేళ్లకోసారి రెగ్యులేట రన్ను మార్చు కోవాల్సి ఉ ంటుంది. అయిదేళ్లకో సారి గ్యాస్ పైపును మార్చుకోవాలి. రెగ్యు లేటర్, పైపులను ఆయా కంపెనీ ఏజెన్సీల నుంచి మాత్రమే తీసుకోవాలి. ప్రైవేటులో కొనుగోలు చేస్తే బీమా వర్తించదు. కొన్నేళ్లుగా రెగ్యులేటర్ మార్చకుండా.. రక్షిత పైపులు ఉపయోగించని వినియోగదారు లను ఆయా కంపెనీల వారు గుర్తించి ప్రత్యేక డ్రైవ్ కింద వాటిని తనిఖీ చేస్తూ కాలపరిమితి దాటిన రెగ్యులేటర్లు, గ్యాస్ పైపులను మార్చుతున్నారు. దీనికోసం ఆయా ఏజెన్సీలు వినియోగదారులకు ఫోన్ చేస్తున్నాయి. ఇలా ఫోన్ వచ్చిన ప్పుడు వినియోగదారులు స్వచ్ఛందంగా తనిఖీకి సహకరించడం మేలు.

# అనుమానాదస్పద స్థితిలో యువకుడి దారుణ హత్య

**- కేసు నమోదు: ఎస్ హెచ్ ఓ మహబూబాబాద్ టౌన్**

మహబూబాబాద్, క్రైమ్ రిపోర్టర్,జులై,04(నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కేంద్రం లెనిన్ నగర్ కు చెందిన తూళ్ల ప్రభాకర్ (30) ఆదివారం అర్ధరాత్రి హత్యకు గురయ్యాడు, అతడు నిద్రిస్తున్న సమయంలో ఎవరో గుర్తు తెలియని దుండగులు బండరాయితో కొట్టి చంపారని, ఈ హత్యకు సంబంధించి సంపతి శ్రీను అనే వ్యక్తి పై అనుమానం ఉన్నదని మృతుని మేనమామ వనగళ్ళ గుట్టయ్య ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ సర్వయ్య తెలియపరచినారు.



# ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉ త్తేజాన్నిస్తున్నాయి

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్ట్ 4: -మీరు చేస్తున్న ఆధ్యాత్మిక ప్రసంగాలు ఎంతో ఉత్తేజాన్నిస్తున్నాయని తద్వారా ఎంతోమందికి విజ్ఞానం లభిస్తుందని ప్రవచనకర్త గరికపాటి నరసింహ రావుతో జిల్లా యువజన సంఘాల సమాఖ్య కార్యదర్శి గేదెల శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఒక కార్యక్రమం నిమిత్తం కాకినాడ సూర్యకళా మందిరానికి వచ్చిన గరికపాటిని గేదెల మర్యాదపూర్వకంగా కలిశారు. ఉత్తేజితతో కూడిన ప్రసంగాలను ఆధ్యాత్మికంగా వివరిస్తున్న గరికపాటిని గేదెల అభినందించారు.



# మీ హెచ్చరికలు మాకు వినిపించవు

**- విచ్చల విడిగా పశువుల సంచారం**
**- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు**

మచిలీపట్నం, ఆగస్టు 4,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరోరహదారులపై పశువుల సంచారాన్ని అరికట్టాలని కార్పొరేషన్,పోలీస్ అధికారులు ఎన్ని సార్లు ప్రయత్నించినా అది కాస్త వికటిస్తూనే ఉంది.కొన్ని సంవత్సరాలుగా రహదారులపై పశువుల సంచారాన్ని నియంత్రించే విషయంలో కార్పొరేషన్ అధికారులు,పోలీస్ శాఖ అధికారులు విఫలమవుతున్నారు.హెచ్చరికలు చేయటం,ప్రకటనలు చేయటం వంటి వాటికే పరిమిత మవుతున్నారని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పేరుకు జిల్లా కేంద్రం అయినప్పటికీ మచిలీపట్నంలో పారిశుధ్యం అంతంత మాత్రమే.ఇది కొన్ని దశాబ్దాల తరబడి జరుగుతున్న తంతు.కానీ దీనిని పరిష్కరించటానికి మాత్రం సరైన చర్యలు తీసుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.పట్టణంలో పశువుల సంచారం చాలా ఎక్కువే.రహదారులపై ఇష్టానుసారం సంచరిస్తూ ప్రజలను ఇబ్బంది పాలు చేస్తుంటాయి.వీటి కారణంగా అనేక మంది గాయాలు బారిన పడటం,ఆసుపత్రుల పాలు కావటం జరిగింది.రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ తిష్ట వేయటం చేస్తుంటాయి.పశువులను నియంత్రించటానికి ఎన్ని ప్రయత్నాలు జరిగిన అవి విఫల మవుతూనే వున్నాయి.ఎందుకంటే ఇది ఒక సామాజిక సమస్యగా మారిపోయింది. ఏ రాజకీయ పార్టీల అధికారంలోకి వచ్చినా,ప్రతినిధులుగా ఎన్నికైన కొన్ని ఒత్తిళ్ల కారణంగా పశువుల సంచారాన్ని అరికట్టలేక పోతున్నారు.ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగే విధంగా రహదారులపై అడ్డంగా పొడుకంటాయి.ఒక్కక్క సారి ట్రాఫిక్ కూడా వీటి కారణంగానే



నిలిచిపోవడం జరుగుతోంది.వర్షా కాలంలో అయితే పశువుల పేడతో రోడ్లు రొచ్చుగా మారిపోతుంటాయి.వీటిని బంధించి,వాటికి సంబందించిన యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేసినా,ఫలితం ఉండటం లేదు.అధికారుల హెచ్చరికలు నీటి రాతలుగా మారిపోతున్నాయని ప్రజలు ఎద్దేవ చేస్తున్నారు.కేవలం రాజకీయ ఒత్తిళ్లకు లొంగిపోయి, పశువుల సంచారాన్ని నియంత్రించలేక పోతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పైగా చలనాలు కట్టించుకుంటామని తెలిపినా,పశువుల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.సరైన చర్యలు తీసుకుంటే ఈ పశువుల సంచారాన్ని ఎప్పుడో అరికట్టే వాళ్లని ద్వజమెత్తు తున్నారు.ఏది ఏమైనప్పటికీ పట్టణంలో రహదారులపై విచ్చల విడిగా తిరిగే పశువుల సంచారాన్ని పోలీస్ శాఖ, కార్పొరేషన్ అధికారులు నియంత్రించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రాష్ట్రస్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్ క్రీడా పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపిక...





కాకినాడ జిల్లా సామర్లకోట మండలం మాధవపట్నం నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 4 :రాష్ట్రస్థాయి సౌత్ జోన్ క్రీడా పోటీలకు మాదపట్నం జడ్పీ పాఠశాలకు చెందిన ముగ్గురు క్రీడాకారులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు టి.మురళీకృష్ణ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3న పెద్దాపురం మహారాణి కాలేజీ క్రీడా మైదానంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ముగ్గురు క్రీడాకారులు ప్రతిభ కనబరిచారన్నారు. వీరు అండర్ - 18 విభాగంలో డి. రాజేష్ (1000 మీ) ప్రథమ స్థానం, ఎన్. యుగేష్ (400 మీ) ద్వితీయ స్థానం, అండర్- 14 విభాగంలో ఆర్.పవన్ గణేష్ (జావెలిన్) ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయి సౌత్ జోన్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరు ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు బాపట్లలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులకు నిరంతరము క్రీడా శిక్షణ ఇచ్చే వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం. గోవిందు తర్ఫీదు ద్వారానే విద్యార్థుల విజయం సాధిస్తున్నారని ఆయన్ను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి శివరామకృష్ణ, ఉప మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# బాపట్ల నియోజకవర్గ రహదారుల అభివృద్ధి గురించి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో మాట్లాడిన బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల( నిజం చెపుతాం )వెలగపూడి సచివాలయంలో రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు బిసి జనార్దన్ రెడ్డి ని కలిసి బాపట్ల నియోజకవర్గంలోని కర్లపాలెం నుండి పెదపులుగువారిపాలెం రోడ్ల పరిస్థితిని వివరించి, నియోజకవర్గంలోని నూతన రోడ్ల నిర్మాణం కొరకు తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతూ ప్రతిపాదనలను అందజేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు .



# 22ఎ జాబితా నుంచి తొలగించాలని కలెక్టరికి వినతి

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్ట్ 4: కాకినాడ అర్బన్ పరిధిలోని పలు నివాస ప్రాంతాలను, గృహాలను నిషేధిత 22ఎ జాబితాలో ప్రభుత్వం ఉంచిందని దాన్ని తొలగించి తిరిగి రెవెన్యూ రికార్డుల్లో యధావిధిగా ఉంచాలని పలువురు సోమవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వినతిపత్రాన్ని అందించారు. కాకినాడ గైగల పాడు ఉషోదయ మార్టు వద్ద ఉన్న 1. 60 ఎకరాలు, విద్యుత్ నగర్ వినాయకుడి ఎదురుగా ఉన్న 2. 72 ఎకరాలు, వత్సవాయి సుబ్బరాజు కాలనీలో ఉన్న 27 ఫ్లాట్లను, ఎస్వీ రంగారావు విగ్రహం దగ్గర ఉన్న 550 చదరపు గజాలను సుమారు 20, 30, 40 ఏళ్ల నుంచి క్రితం కొనుగోలు చేశామని ఆ యజమానులు కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి తెలిపారు. అనంతరం వారు దీనికి సంబంధించిన విషయాలను విలేకరులకు తెలియజేశారు. తాము సుమారు 40 ఏళ్ల క్రితం ఈ ప్రాంతాలలో స్థలాలను, ఫ్లాట్లను కొనుగోలు చేశామన్నారు. అప్పటినుంచి తాము ఆయా నివాసాలలో ఉన్నామని ప్రస్తుతం అవసరాలైన అనారోగ్య, పిల్లల వివాహ, ఇతర అవసరాల ఖర్చులకు



వాటిని విక్రయించుకుందామనుకుంటే ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందని అందువల్ల వాటిని విక్రయించుకోలేకపోతున్నామన్నారు. తక్షణమే ఆ జాబితా నుండి తొలగించి న్యాయం చేయాలని యజమానులు పి నాగమణి, వీ నరసింహారాజు, ఎస్ఎస్ఎస్ నాయుడు, ఇవీఎస్ చౌదరి, కే గణేష్ రావు, వి నాగేంద్రరావు, షేక్ వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ ప్రభుత్వ ఒకేషనల్ కళాశాలలో నూతన భవనం ప్రారంభం...






కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్టు 4 :-ఆర్ ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో నాలుగు తరగతి గదుల నూతన భవనాన్ని కాకినాడ సిటీ ఎమ్మెల్యే శ్రీ వనమాడి వెంకటేశ్వరావు (కొండబాబు) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ బొర్రా గోపీమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ ఇంతకు ముందు 2016 కూడా ఒక భవనాన్ని ప్రారంభించామని, మరలా ఇప్పుడు మరో నూతన భవనాన్ని ప్రారంభించడం చాలా సంతోషమని, వొకేషనల్ కళాశాలకు ఇంకా తరగతి గదులు, ల్యాబ్స్, విషయంలో అన్నిటికీ తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుదని , మీకు అన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు. ఎమ్మెల్సీ గోపీమూర్తి మాట్లాడుతూ కళాశాలకు ఏం కావాలో అన్ని తనకు రాత పూర్వకంగా తెలపాలని ,పై అధికారులతో మాట్లాడతానని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ మావూరి తిరుపతి రెడ్డిని డి ఐ ఈ ఓ శ్రీమతి ఐ.శారద గారి అధ్యక్షతన సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వడ్డి రాజేంద్ర ప్రసాద్, పి ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జ్యోతుల రాంబాబు, పైడా ట్రస్టు చైర్మన్ పైడా వెంకట నారాయణ , (ఏ పీ ఇ డబ్ల్యు ఐ డి సి ) డి ఈ, ఆర్ జయకర్, ఏ ఈ, కె.వెంకటరాజు ,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు పిల్లి వి శివ ప్రసాద్, కె . నిరంజన్ కుమార్,అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అలయన్స్ క్లబ్ శరవణ్ స్నేహ దినోత్సవం

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్ట్ 4: - అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ రత్నరావు నాయకత్వం వహించగా రత్నారావు ప్రోగ్రామ్ చైర్మన్ నంబూరి సతీష్ కలిసి ఒక ఉత్సాహభరితమైన సమావేశంలో సుమారు 28 మంది నంబూరి సతీష్, డిఎల్ శాస్త్రి, యువి రత్నమాల, యదవిల్లి మురళీధర్, కె శ్రీ లక్ష్మి, డి విజయలక్ష్మి, ఎస్ సునీత, సుజాత ప్రసాద్, చంద్రశేఖర్, కుటుంబ రావు, సూర్యనారాయణ రెడ్డి, దిలీప్ కుమార్ సధనాని, ఆశు సధనాని, మల్లాడి మనోహర్ వర్మ, మల్లాడి ఈశ్వరి, ఎండీ ఉస్మాన్ షబీర్, నిమ్మకాయల వెంకటేశ్వర రావు, యల్లా పద్మ, పి సేతు మాధవ రావు, పాల్లూరి సుబ్బారావు, పిల్లి సంజీవ్ కుమార్,



కుడిపూడి వెంకటేశ్వర రావు, కుడిపూడి సుశీల, క్లబ్ కోశాధికారి దామిశెట్టి శ్రీనివాసరావు, క్లబ్ కార్యదర్శి ధూళిపూడి రామకృష్ణ, ఎన్ సత్యదేవి తదితరులు పాల్గొన్నారు

# రైతులకు యూరియా కొరత తీర్చండి...

**- బాపట్ల జిల్లా వైసీపీ నాయకులు**

బాపట్ల (నిజం చెపుతాం) యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని ఈరోజు బాపట్ల జిల్లా కలెక్టర్ ని కలసి వినతి పత్రం అందించిన బాపట్ల జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు%ు% ఏపీ మాజీ మంత్రివర్యులు మేరుగు నాగార్జున మరియు ఏపీ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి , పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శులు మోదుగుల బసవ పున్నారెడ్డి,చేజర్ల నారాయణరెడ్డి మరియు జోగిరాజా తదితర వైస్సార్సీపీ నాయకులు ా



# ప్రజా ఫిర్యాదులు వేదికగా (పి జి ఆర్ ఎస్) కు 580 ఆర్జీలు

కాకినాడ, ఆగస్టు 4 (నిజం ప్రతినిధి):ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజల నుంచి అందిన అర్జీలకు నిర్ణిత గడువులోపు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వివేకానంద హాలులో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ట్రైనీ కలెక్టర్ జె.మనిషా, సీపీవో పీ త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడి ఎ.శ్రీనివాసరావు, ఎస్ఎస్ఏ పీవో వేణుగోపాల, ఎస్డీసీ జీజీహెచ్ ఎన్. శ్రీధర్ లతో కలిసి ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఆయన ఆలకించి, వారీ అర్జీలపై సత్వర పరిష్కారం అందించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానంగా రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఆక్రమణల తొలగింపు, ఉపాధి కల్పన, తల్లికి వందనం, భూములు ఆన్ లైన్ లైన్, సదరమ్ సర్టిఫికేట్ల జారీ తదితర వ్యక్తిగత సమస్యలతో పాటు, ఆయా ఆవాసాల్లో ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై ప్రజల నుంచి 580 అర్జీలు అందగా వాటన్నిటినీ ఆర్ఎస్ పోర్టల్ లో ఆన్ లైన్



లో అప్ లోడ్ చేసి, అర్జీదారులకు రశీదులు అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ప్రతి ఆర్జీని నిర్ధిష్ట కాలపరిమితి లోపు పరిష్కారాలను అందించాలన్నారు. ఒకే అంశంపై మళ్లీ మళ్లీ దరఖాస్తు నమోదు అయ్యే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్ లైన్ నమోదు చేయాలన్నారు. వివిధ శాఖల అంశాలపై నమోదైన అర్జీల పరిష్కారం పట్ల ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టర్ కార్యాలయ సెక్షన్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల పురపాలక సంఘం పరిధిలోని అన్నా క్యాంటీన్ పరిశీలించిన మున్సిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి

బాపట్ల (నిజం చెపుతాం )పురపాలక సంఘ పరిధిలోని సూర్యలంక రోడ్డు నందు గల అన్న క్యాంటీన్ ను కమీషనర్ జి.రఘునాథ రెడ్డి ఆదేశాలను అనుసరించి సోమవారం మధ్యాహ్నం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్. యస్.కృష్ణా రెడ్డి పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి వచ్చిన వారిని అడిగి ఆహార నాణ్యత కల్పించిన సదుపాయాలను గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిక్యాంటీన్ సిబ్బంది తో మాట్లాడుతూ క్యాంటీన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని మరియు స్వచ్ఛమైన త్రాగునీరు వచ్చే వారికి అందుబాటులో ఉంచాలని, ప్రజలతో సఖ్యతతో ఉండాలని సూచించారు.



# స్నేహితుడితో భార్య ఎఫైర్.. తట్టుకోలేక కుటుంబం మొత్తం ఆత్మహత్య

భార్య వివాహేతర సంబంధం, ఆపై తప్పుడు కేసు పెడతానన్న బెదిరింపులు ఒక కుటుంబాన్ని బలిగొన్నాయి. ఈ అత్యంత విషాదకరమైన ఘటన మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాలో చోటుచేసుకుంది. ఓ మహిళ వివాహేతర సంబంధం కారణంగా ఆమె భర్త, అత్త, ఇద్దరు పిల్లలు తీవ్ర మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, సాగర్ జిల్లాకు చెందిన మనోహర్ లోధి (45) భార్య ద్రౌపది, తన భర్త చిన్ననాటి స్నేహితుడితో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయం మనోహర్ కుటుంబ సభ్యులకు తెలియడంతో వారు ద్రౌపదిని నిలదీశారు.

# నూతన జాతీయ విద్యా విధానం వల్ల పేదవారికి విద్యా దూరం

**- ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి.**



కాకినాడ, ఆగస్టు 4 (నిజం ప్రతినిధి) భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ),కాకినాడ జిల్లా ప్లీనరీ సమావేశాలు స్థానిక కచ్చేరి పేట యూటీఎఫ్ హెూమ్ నందు 2 రోజు జిల్లా అధ్యక్షుడు జి.శ్రీకాంత్ అధ్యక్షత నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్ ఎల్ సి బోర్ర గోపి మూర్తి మాట్లాడుతూ దేశంలో నూతన జాతీయ విద్యా విధానం వచ్చిన తర్వాత విద్య పేదవారికి అందరిదాక్షగా తయారైందని విమర్శించారు. దేశంలో ఎక్కడా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయకపోయినా మన రాష్ట్రంలో నూతన జాతి విద్యా విధానంలో అమలు చేస్తూ ప్రభుత్వ బడలను మూసివేస్తున్నారని విమర్శించారు. విద్య రంగంలో నూతన జాతీయ విధానం, మూడు సి లు విధానం అమలవుతుందని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడం కోసం దేశంలో ఎస్ఎఫ్ఐ ఒకటే సమరశీల పోరాటం నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్యా రంగం కోసం ఎస్ఎఫ్ఐ కృషి అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదరికం తగ్గిస్తామని చెప్పి పి ఫోర్ విధానాన్ని ప్రవేశపెట్టి మొత్తం వ్యవస్థలను ప్రైవేటుపరం చేయడం కోసం చూస్తుందని అందులో భాగంగానే విద్యను కూడా ప్రైవేట్ పరం చేయడం కోసం ఆలోచన చేస్తుందని విమర్శించారుఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కమిటీ లో పలువురు చేరిక. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలు కాకినాడ లో 2రోజులపాటు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశాలు 2వ రోజు యూటీఎఫ్ హెూమ్ నందు రెండవరోజు జరిగిన సమావేశంలో నూతన జిల్లా కమిటీ లోకీ జిల్లా సహాయ s ా ం ` ్య ద ` రి ్శ ల ు గ ా లోవరాజు(పిఠాపురం),అమృత(కాకినాడ),మణికంఠ(ప్రత్తిపాడు)జిల్లా కమిటీ సభ్యులుగా ఉదయ్ కుమార్(తుని),రవి(సామర్లకోట ) అవకాశం లభించింది అని జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు జి.శ్రీకాంత్, ఎమ్.గంగాసూరిబాబు తెలియజేశారు.

# ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళ జాతీయ ఛాంపియన్ షిప్






కాకినాడ, ఆగస్టు 4 (నిజం ప్రతినిధి): ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళ జాతీయ ఛాంపియన్ షిప్ -2025 లో భాగంగా సోమవారం కాకినాడ క్రీడ మైదానంలోని ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్ లోని ఆరు మ్యాచులు జరిగాయి. దాద్రా నగర్ హవేలీ వెర్సెస్ జమ్మూ కాశ్మీర్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో దోద్రానగర్ హవేలీ 6-0తో విజయం సాధించింది. గుజరాత్ వెర్సెస్ రాజస్థాన్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో గుజరాత్ 3-2 తో విజయం సాధించింది. మిజోరం వెర్సెస్ తెలంగాణ జట్ల మధ్య జరిగిన మ్యాచులో మిజోరం 15-0తో విజయం సాధించింది. మణిపూర్ వెర్సెస్ పుదుచ్చేరి జట్ల మధ్య జరిగిన మ్యాచులో మణిపూర్ 9-1 తో విజయం సాధించింది. అస్సాం వెర్సెస్ కేరళ జట్ల మధ్య జరిగిన మ్యాచులో అస్సాం 5-1 తో విజయం సాధించింది. ఢిల్లీ వెర్సెస్ హిమాచల్ ప్రదేశ్ చెట్ల మధ్య జరిగిన మ్యాచులో ఢిల్లీ 7-1 తేడాతో విజయం సాధించింది. సోమవారం జరిగిన మ్యాచులకు రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ రామారావు, కాకినాడ అపోలో ఆసుపత్రి ప్రతినిధులు ముఖ్యఅతిథిగా హాజరై మ్యాచులను వీక్షించారు. డీఎస్డివో బి.శ్రీనివాస్ కుమార్, హాకీ ఆంధ్ర సంయుక్త కార్యదర్శి వి.రవిరాజు తదితరులు ఈ మ్యాచ్లను పర్యవేక్షించారు.

# శివనామ స్మరణతో మార్మోగిన నందిగామ శివాలయం



తలమడుగు ఆగస్టు 04 ( నిజం చెపుతాం ప్రతినిధి): మండలంలోని ఉమ్మడి బరంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని నందిగామ గ్రామంలో గల అతి పురాతనమైన శివాలయంలో శ్రావణ మాస సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఆలయంలో శివనామ స్మరణతో భజన బృందాలతో ఆలయం మార్మోగిపోయింది సోమవారం రోజు మహాశివునికి పంచామృతంతో అభిషేకం లింగాష్టకం ఇతర ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఇందులో గ్రామ పెద్దలు ముడుపు కేధరేశ్వర్ రెడ్డి రమాకాంత్ గ్రామ పటేల్ సురేందర్ రాష్ట్ర ఎస్సీ ఎస్సీ కమిషన్ సభ్యురాలు పెందురు నీలాదేవి ప్రధానోపాధ్యాయుడు దివాకర్ గ్రామస్తులు ఏనుగు వెంకట్ రెడ్డి రవి కాంత్ రెడ్డి రాజు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాదేవి**



తలమడుగు ఆగస్టు 04 ( నిజం చెపుతాం ప్రతినిధి ): భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కమిషనర్ సభ్యురాలు పెందుర్ నీలాదేవి అన్నారు సోమవారం మండలంలోని నందిగామ గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చట్టలపై అవగాహన కలిగి ఉండాలన్నారు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానన్నారు అదేవిధంగా పేదల సంక్షం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని కోరారు ముఖ్యంగా ఆదివాసులకు ఇలాంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు అనంతరం నందిగామ గ్రామంలోని అతి పురాతనమైన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నందిగామ గ్రామస్తులు నీలాదేవిని ఘనంగా సన్మానించారు ఇందులో గ్రామ పెద్దలు ముడుపు కేధరేశ్వర్ రెడ్డి గ్రామ పటేల్ సురేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గరుడ స్తంభ ఆవిష్కరణలో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు




పాలేరు, ఆగస్టు 04 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కట్టు కాచారంలో ఈరోజు గరుడ స్తంభ ఆవిష్కరణలో పాల్గొన్న నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీత రాములు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోడలి గోవిందరావు, నేలకొండపల్లి మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, నంబూరు రామారావు, బైరు లక్ష్మీనారాయణ, తదితరులు పూజలో పాల్గొని దేవుడి ఆశీర్వాదం తీసుకున్నారు.

# గోడౌన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..





పాలేరు, ఆగస్టు 04 ( నిజం చెపుతాం న్యూస్ )సోమవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం పెద్దతండ గ్రామంలోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్ లలో ఉన్న సన్న బియ్యం నిల్వలను వారు పరిశీలించారు.ఆ సన్న బియ్యం,రక్షణ, భద్రతకుసంబంధించిన ఏర్పాట్లు ను వారు క్షుణ్ణంగాపరిశీలించారు.వేబ్రిడ్జి ని తనిఖీ చేశారుఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని గోడౌన్ లో పనిచేసే వారిని ఆదేశించారు. గోడౌన్ లో ఉన్న స్టాఫ్ రిజిష్టర్ ను,రికార్డులను తనిఖీ చేశారు,గోడౌన్ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం తో అసహనం వ్యక్తం చేశారు.

# టీ క్లబ్ ను ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



పాలేరు, ఆగస్టు 04 ( నిజం చెపుతాం న్యూస్) సోమవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న టీ క్లబ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి పొందుతూ అభివృద్ధి చెందాలని రాయల నాగేశ్వరరావు అన్నారు. యువత వ్యాపార రంగాలపై రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని, యువత యొక్క స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధి తోడ్పడుతుందని అన్నారు.

# పీవో సార్... వీరు ఇండ్ల కు అర్హులు కారా?





**-మాకు ఇల్లు మంజూరు చేయండి సార్.**

**- ఒకరికి పక్షవాతం. మరొకరు ఒంటరి మహిళ**

చర్ల ఆగస్టు 3( నిజం చెపుతాం) ఐటీడీఏ పీవో సార్ మాకు ఇండ్లు మంజూరు చేయండి అంటూ తేగడ పంచాయతీ మేడివాయ కాలనీకి చెందిన గిరిజన మహిళలు మడకం భద్రమ్మ.. ఆమె కోడలు మడకం సామ్రాజ్యం ఐటిడిఓ బి రాహుల్ వేడుకుంటున్నారు...ఇందిరమ్మ ఇళ్లకు పంచాయతీ కార్యాలయంలో పలుమార్లు దరఖాస్తు ఇచ్చినప్పటికి తమను ఎవరు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. పంచాయతీ అధికారులు మా ఇంటిని ఫోటోలు తీసుకుని వెళ్లారని కానీ లిస్టులో నీ పేరు రాలేదని తెలిపారని అన్నారు..తాను అర్హురాలునని నాకు ఇందిరమ్మ ఇల్లు ఎందుకు రాలేదని గట్టిగా ప్రశ్నిస్తే గతంలో నీకు ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని నీ పేర ఎవరో ఇల్లును కట్టుకున్నారంటూ అధికారులు తెలిపారని అందులో భాగంగానే ఇళ్ళు రాలేదని తెలిపారని ఆవేదన వ్యక్తం చేసింది. తాటాకు గుడిసెల్లో ఉంటూ అనారోగ్య పాలై కొద్ది రోజుల క్రితం పక్షవాతం వచ్చిందని దీంతో అధికారుల వద్దకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఐటిడిఏ తరఫునుండి మండలానికి 180 ఇండ్లు మంజూరు అయినట్లు పంచాయతీ అధికారులు తెలిపారని ఈ కోటాలోనైనా నాకు ఇల్లు మంజూరు చేయాలని వేడుకుంటుంది. ఆమె కోడలు మడకం సామ్రాజ్యం ఒంటరి మహిళ తాటాకు గుడిసెలు ఉంటూ అంగన్వాడి ఆశగా పనిచేస్తున్నానని ఎల్ వన్ లో నా పేరు వచ్చిందని మడకం సామ్రాజ్యం తెలిపింది. భర్త ఇల్లు కట్టుకుందామని ఎంతో ఎదురుచూశానని తీరా పంచాయితీ అధికారులు ఇల్లు రాలేదని చెప్పడంతో నిరాశే మిగిలిందని ఆమె తెలిపింది ఐటీడీఏ కోటా నుండి మాకు ఇల్లు మంజూరు చేయాలని గిరిజన మహిళలు వేడుకుంటున్నారు.

# కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామములో ఇండ్ల మధ్యలో ఉన్నటువంటి 11 కేవీ విద్యుత్ లైన్ లు తొలగింపు...



పాలేరు, ఆగస్టు 04 ( నిజం చెపుతాం న్యూస్ ) నాయకన్ గూడెం గ్రామములో గత కొన్ని సంవత్సరాలు గా ఇండ్ల మధ్యలో ఉన్నటువంటి 11 కేవీ విద్యుత్ లైన్ సమస్యతో గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఇట్టి సమస్యను స్థానిక కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ%శ%, సమాచార శాఖల మంత్రి పాలేరు శాసన సభ్యులు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి గారు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ రోజు గ్రామములో ఉన్నటువంటి 11 కేవీ లైన్ లను పరిశీలించి, ఇండ్ల మధ్యలో ఉన్నటువంటి 11 కేవీ లైన్ లను విడతల వారీగా తొలగించడం జరుగుతుంది. సమస్యను తక్షణమే పరిష్కారం చేపించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి గ్రామస్థులు, నాయకులు ధన్యవాదములు తెలియజేసారు. అలాగే విద్యుత్ శాఖ సిబ్బంది కి కూడా ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోమిరెల్లి లింగారెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం గంగయ్య , మారోజు భీష్మా చారి , కందిబండ శ్రీధర్ , దేశబోయిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

పాలేరు, ఆగస్టు 04 ( నిజం చెపుతాం న్యూస్ )సోమవారం పాలేరు నియోజక వర్గం నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో గత ప్రభుత్వంలో పదేళ్లు రేషన్ కార్డు కోసం ఎదురుచూసిన లబ్ధిదారులకు నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని ఇది పేదవాడి ప్రభుత్వము అనీ పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాచేపల్లి గ్రామశాఖ అధ్యక్షులు ముంద్రా నాగప్రసాద్ అన్నారు. నాచేపల్లి గ్రామానికి చెందిన నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మక్తాల రామకృష్ణ, కిసాన్ కాంగ్రెస్ నాయకులు చిలకల లింగయ్య, ప్రజలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొట్ట కూటి కోసం...పోరు

చర్ల ఆగస్టు 3(నిజం చెపుతాం)పొట్ట కూటి కోసం మనిషి నుండి జంతువులు పక్షులు ఎవరైనా సరే పడరాని పాట్లు పడాల్సిందే! అయితే ఇలాంటి సంఘటనే సోమవారం నిజం న్యూస్ కెమెరాకు చిక్కింది!కొంగల గుంపు ఆహారం కొరకు వరి పంట చేనులో చేపలను వేటాడుతున్న దృశ్యాలు ఈ ఫోటోలో చూడొచ్చు!



# మీ ఇంటి కోసం మా పోరాటం

### - నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 04(నిజం చెపుతాం)నారాయణఖేడ్ భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ గారికి అర్హులైన గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు లాటరీ సిస్టం ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉ న్నప్పుడు లాటరీ సిస్టం ద్వారా అర్హులైన నిరుపేదలకు వాటిని కేటాయించామని వారికి వెంటనే వాటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారి కోసం బిఆర్ఎస్ పార్టీ ఎటువంటి పోరాటానికైనా సిద్ధమేనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.




# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి



### - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల,ఆగస్టు 4 (నిజం చెపుతాం ).ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, రఘు వరన్, మధన్ మోహన్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి చిన్నారులకు అన్నప్రాసన

### - ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శైలజ

జగిత్యాల, ఆగస్టు 04 ( నిజం చెపుతాం).ప్రసవించిన గంటలోపు ముర్రుపాలు తప్పకుండా బిడ్డకు పట్టించాలని ఆ పాలలో వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని అని అన్నారు. సోమవారంతల్లిపాల వారోత్సవాలలో భాగంగా బీర్పూర్ సెక్టార్ లోని నర్సింలపల్లి అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని సూపర్వైజర్ శైలజ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత , బిడ్డకు ఆరు నెలల వయసు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని ఆ పాలల్లో పోషక విలువలన్ని ఉంటాయని అవగాహన కల్పించారు. ఐదు సంవత్సరాల వయసు వరకు తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి , రాజ్యలక్ష్మి , స్వప్న , కళావతి, లక్ష్మి, ఆయాలు , తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు




# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ఆగస్టు 5 (నిజం చెబుతాం) ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాలమేరకు ఉప్పల్ డివిజన్ చెందినటువంటి మణి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్ ను ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు చేతుల మీదుగా చెక్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాషపల్లి నిరంజన్ చారి, కడిగే శేఖర్, ఏమండ్ల రామ్ రెడ్డి, బందారం రాఘవేందర్, లింగంపల్లి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ వాణిజ్య దినోత్సవం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 5 (నిజం చెబుతాం)ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ వాణిజ్య శాస్త్రంతో వివిధ ఉపాధి అవకాశాలు కలవని పేర్కొన్నారు. వాణిజ్య శాస్త్ర సహాచార్యులు డా.చిందం సత్యనారాయణ వాణిజ్య రంగంలో ఉ ద్గమిస్తున్న ధోరణులను వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్ కృత్రిమ మేధ ఉపయోగాలను తెలిపారు. అకడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత వాణిజ్య శాస్త్ర విభాగం విద్యాత్మక కార్యక్రమాలను ప్రశంసించారు. డా.ఎస్ యమునారాణి వాణిజ్యశాస్త్రంలో కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం గురించి ప్రసంగించారు. డా.ఎన్ రాజశ్రీ విధాన నిర్ణయీకరణలో వాణిజ్య రంగం కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. జల్దా విశ్వనాథ్ కుమార్ మానవవనరుల/ వ్యవస్థ నిర్వహణ అంశాలను స్పృశించారు. కార్యక్రమంలో ప్రవంతి తదితర అధ్యాపకులు, విద్యార్థులు వసీం, శ్రీజ తదితరులు పాల్గొని ప్రసంగించారు.




# అమ్మవారి విగ్రహ ప్రతిష్టలు ముఖ్యఅతిథిగా ఏనుగు సుదర్శన్ రెడ్డి,





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఆగస్టు 5 (నిజం చెబుతాం)దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని సిద్ధార్థ నగర్ కాలనిలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ ఎంఎల్ఏ కంటెస్టెడ్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి విచ్చేసారు ఆయన మాట్లాడుతూ దమ్మాయిగుడ మున్సిపాలిటీ ప్రజలందరు అష్ట ఐశ్వర్యలతొ కాలని వాసులు ఆయువు ఆరోగ్యలతో ఎప్పుడు సంతోషంగా ఉండాలని కోరుకుంటు ఆ దేవి ఆశీస్సులతో విగ్రహాన్ని విరాళంగా ఇచ్చె విధంగా నన్ను ఆశీర్వదించిన ఈ పోచమ్మ తల్లికి మరోక్క భక్తీ తో నమస్కరించుకుంటునని తెలియజేసారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాలి సంపత్ యాదవ్ , దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి తడక కృష్ణ గారు, ఉపాధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి గారు, బిలకంటి ధర్మేందర్ మున్సిపాలిటీ కార్యవర్గ సభ్యులు మరియు భూత్ అధ్యక్షులు చక్రపాణి గారు కాలనీవాసులు అధిక

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రత్యేక రైలులో ఢిల్లీకి

### - జెండా ఊపి రైలును ప్రారంభించిన మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఆగస్టు 5 (నిజం చెబుతాం)రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ తో కాంగ్రెస్ పార్టీ ఈనెల 7న తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలును సోమవారం ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరి బొంతు రామ్మోహన్ మేడ్చల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ తో పాటు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి జెండా ఊపి రైలును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో లింగోజిగూడ,చెర్లపల్లి,కాప్రా కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,బొంతు శ్రీదేవి ,స్వర్ణరాజ్ శివమణి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



# ఉప్పల్ మాల బస్తీ అభివృద్ధికి రూ. కోటి 22 లక్షల నిధులు మంజూరు


### - కమ్యూనిటీ హాల్, గ్రేవ్ యార్డ్ నిర్మాణాలకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన రజితాపరమేశ్వర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 5 (నిజం చెబుతాం ) ఉప్పల్ డివిజన్ మాల బస్తీ అభివృద్ధికి మరో సారి భారీగా నిధులు మంజూరు చేయించినట్లుగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులకు కొరకు రూ.32 లక్షలు, ఎస్సీ, ఎస్టీ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.90 లక్షల నిధులు మంజూరు అయినట్టుగా చెప్పారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రోసిడింగ్ పత్రాలను అందజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు.అందులో భాగంగానే ఉప్పల్ మాల బస్తి కమ్యూనిటీ హాల్ మరియు గ్రేవీ యార్డ్ కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు.ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘు,సంజీవ, వెంకటేష్, రవి, నవీన్,శేఖర్, బాబురావు, రమేష్, హరిబాబు, బాల్‌రాజ్, నర్సింగరావు, పద్మారావు, రాజు, పద్మారావు, బాలు, సంతోష్, శ్రీనివాస్, నరేష్, ప్రభు,వర్ధన్,సుమన్, భాబి, ఎన్ ఎఫ్ సి రాజు కుమార్,హరి కృష్ణ, కృష్ణ, యాదయ్య ,ప్రభాకర్, ప్రశాంత్, భాను, మురళి, అభిలాష్, కన్నయ్య, పాల్గొన్నారు



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనం పట్టివేత

ఆగస్టు 4 నిజామాబాద్ జిల్లా కోటగిరి (నిజం చెపుతాం) పొతంగల్ మండలంలోని మంజీరా నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాన్ని సోమవారం తెల్లవారుజమున పోలీసులు పట్టుకున్నారు పొతంగల్ శివారులోని రెండో బ్రిడ్జి వద్ద వాహనాన్ని అదుపులోకి తీసుకుని కోటగిరి పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.




# 70 లక్షల వ్యయంతో బ్యాంక్ కాలనీలో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఆగష్టు 5 (నిజం చెపుతాం)చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ డ్రేన్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించిన డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం వారు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడుతూ కాంట్రాక్టర్ పనులలో నాణ్యత పాటించే విధంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్ రామాంజనేయులు, ముద్దం శ్రీనివాస్ యాదవ్ ,శ్యామ్, గడ్డ బాలు ,బంటి గౌడ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు గఫూర్, శ్రీనివాస్ ,సందీప్, రమేష్ , మనోజ్, మొదలగువారు పాల్గొన్నారు

